RNI NO : APTEL/2013/54450

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 373 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 1 మంగళవారం,ఏప్రిల్,2025 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

## ఏఐ, డేటా అనాలసిస్, మొబైల్ టెక్నాలజీ సెంటర్

- ఈ ఏడాది చివరినాటికి ప్రారంభం
- నాలుగేండ్లలో 2,300 ఉద్యోగ అవకాశాలు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో వాన్‌గార్డ్ బృందం భేటీ



హైదరాబాద్, మార్చి 31 (నగరనిజం): ప్రపంచంలోని అత్యంత ప్రతిష్ఠా త్మక సంస్థల్లో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెం టర్ (జీసీసీ)ను ఏర్పాటుచేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్‌గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశే షం. వాన్‌గార్డ్ ప్రతినిధి బృందం సోమవా రం బంజారాహిల్స్‌లోని సీఎం నివాసం లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్‌ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జీసీసీ వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందంతోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముం దుకు రావటం ఆనందంగా ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జీసీసీ గ మ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పా రు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచస్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణుల కు ఉద్యోగ అవకాశాలను మెరుగయ్యేందుకు దోహదపడుతుందన్నారు. ప్రభు త్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. ఈ భేటీ అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్న ట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియ మించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది.

వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచవ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదా రులకు తమ సేవలు అందిస్తున్నది. హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ ఏర్పాటు చేసే కేం ద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది.

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజినీరింగ్ వంటి అధు నాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని తలపెడుతున్నది. కంపెనీ సీఈవో సలీం రాంజీ మాట్లాడు తూ.. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని అభిప్రాయపడ్డారు. హైదరాబా ద్ తమకు అనువైన చోటుగా ఎంచుకున్నామన్నారు.

## భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

**ఈద్గా మైదానాల్లో ప్రార్థనలు చేసిన ముస్లింలు**

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు, పార్టీల నేతలు**



హైదరాబాద్, మార్చి 31 (నగరనిజం): రంజాన్ పండుగ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంతో పాటు వివిధ మండలాల్లోని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొ న్నారు. మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రంగినేని మనీషా, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి గంద్రత్ సుజాత, డీసీసీ మాజీ అధ్యక్షులు సాజిత్ ఖాన్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచి శ్రీకాంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. మంచిర్యాల నియోజకవ ర్గంలో ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, చెన్నూరు నియోజవర్గంలో ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెం కటస్వామిలు పలు ఈద్గాలను సందర్శించి ముస్లిం సోదరులకు రంజాన్ పండు గ శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల పట్టణంలో క్యారీ ఈద్గా వద్ద, బస్టాండ్ కబ్రస్థాన్ వద్ద ముస్లింలకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం మైనార్టీలకు అసిఫాబాద్ లో ఎమ్మెల్యే కోవా లక్ష్మి, డీసీసీ అధ్యక్షుడు విశ్వ ప్రసాద్ రావు, మాజీ ఎమ్మె ల్యే ఆత్రం సక్కు, కాగజ్ నగర్ లో ఎమ్మెల్సీ తండేబిటల్ పలు పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. తమ పార్టీ కార్యకర్తల, నాయకుల ఇండ్లకు వెళ్లి ఆతిథ్యాన్ని స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా రం జాన్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. కాగజ్ నగర్ మండలం లోని ఈద్గా వద్ద ముస్లిం మైనారిటీలు ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు.

ఎమ్మెల్సీ దండేవిటల్, మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, పలు రాజకీయ నాయకులు ముస్లింలకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. మందమర్రి పట్టణ పరిధిలోని సోమవారం సిఈఆర్ క్లబ్ సమీపంలో, విద్యానగర్‌లోని ఈద్గాల వద్ద రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తుందని వారి అభివృద్ధికి కృషి చేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట స్వామి స్పష్టం చేశారు.

రంజాన్ పురస్కరించుకొని సోమవారం పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు రంజాన్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు ఏర్పాటు చేసింది.

ఈద్గా మైదానం వద్ద శాంతి భద్రత ఏర్పాట్లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్వయంగా పర్యవేక్షించారు. డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐలతో కలిసి ఈద్గా పక్కన ఉన్న పాత జాతీయ రహదారిపై మైనార్టీల ప్రార్థన సందర్భంగా కాసేపు వాహనాల రాకపోకలను నిలిపివేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్: మృతి చెందిన మహిళా మావోయిస్టు రేణుక





ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో సోమవారం భద్రతా దళాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో మహిళా మావోయిస్టు రేణుక అలియాస్ దమయంతి అలియాస్ భాను ప్రాణాలు కోల్పోయింది. దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ (డీకేఎస్‌జడ్‌సీ) సభ్యురాలిగా ఉన్న ఆమె ఉమ్మడి వరంగల్‌లోని జనగామ జిల్లా వాసి.

భద్రతా దళాలు, డీఆర్‌జీ పోలీసులు యాంటీమావోయిస్టు ఆపరేషన్ చేపట్టిన సమయంలో ఈ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఎదురుకాల్పుల్లో మృతి చెందిన రేణుకపై ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో రూ. కోటి రివార్డు ఉన్నట్లు సమాచారం. ఘటనాస్థలం నుంచి భద్రతా బలగాలు ఇన్సాస్ రైఫిల్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి.

రేణుక న్యాయశాస్త్రంలో పట్టా పొంది, తిరుపతిలో న్యాయవాదిగా పనిచేశారు. ఆమె మహిళా సంఘాల్లో చురుగ్గా పాల్గొంటూ విప్లవోద్యమంలోకి ప్రవేశించారు. 2000లో భువనగిరి ఎమ్మెల్యే, అప్పటి హోం మంత్రి మాధవ రెడ్డి హత్యకు వ్యూహరచన చేసినట్టు పోలీసులు భావిస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై అలిపిరిలో జరిగిన దాడి అనంతరం రేణుక పూర్తిస్థాయి మావోయిస్టుగా మారారు. మావోయిస్టు నేత ఎర్రంరెడ్డి సంతోష్‌రెడ్డిని వివాహం చేసుకున్న ఆమె, ఆయన ఎన్‌కౌంటర్ తర్వాత శాఖమూరి అప్పారావు సహచరిగా కొనసాగారు. మావోయిస్టు పత్రిక 'ప్రభాత్' సంపాదకురాలిగా పనిచేసిన ఆమె, 2020లో సెంట్రల్ రీజనల్ బ్యూరో ప్రెస్ టీమ్ ఇంచార్జిగా నియమితులయ్యారు.

రేణుక కుటుంబంలో ఆమె తండ్రి ఉపాధ్యాయుడిగా పనిచేసి పదవీ విరమణ పొందారు. ఒక సోదరుడు న్యాయవాదిగా, మరో సోదరుడు బీబీసీ (తెలుగు) జర్నలిస్టుగా కొనసాగుతున్నట్లు సమాచారం.

## గచ్చిబౌలి భూములు ప్రభుత్వానిదే





హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి భూములపై నెలకొన్న వివాదంపై తెలంగాణ ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసింది. గత కొంతకాలంగా 400 ఎకరాల భూమి హక్కుల విషయంలో టీజీఐఐసీ (తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్) మరియు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) మధ్య ఘర్షణ కొనసాగుతోంది. ఈ భూమిపై ప్రభుత్వానిదేనని టీజీఐఐసీ కాగా, హెచ్‌సీయూ మాత్రం దీనిని ఖండించింది. ఈ నేపథ్యంలో విద్యార్థులు, రాజకీయ పార్టీలు ఆందోళనలకు దిగాయి. ప్రభుత్వం విడుదల చేసిన కీలక డాక్యుమెంట్లుఈ వివాదంపై స్పష్టతనిస్తూ ప్రభుత్వం రెండు కీలక డాక్యుమెంట్లను విడుదల చేసింది. అందులో 2004 ఫిబ్రవరి 3వ తేదీ నాటి దస్తావేజులు ఉన్నాయి. ఆ ప్రకారం, మొత్తం 534.28 ఎకరాల భూమిని హెచ్‌సీయూ ప్రభుత్వానికి అప్పగించింది. అదే రోజు, గోపనపల్లిలోని 397.16 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం హెచ్‌సీయూకు కేటాయించినట్లు అధికారిక డాక్యుమెంట్లలో ఉంది.

**అధికారుల సంతకాలతో ధృవీకరణ**

ఈ భూకేటాయింపులపై నాటి హెచ్‌సీయూ రిజిస్ట్రార్, శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారులు తమ సంతకాలు చేశారు. ఈ ఆధారాలను బట్టి గచ్చిబౌలి భూములపై హక్కు ప్రభుత్వానిదేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే, హెచ్‌సీయూ విద్యార్థులు, నిరసనకారులు మాత్రం తమ వాదనను కొనసాగిస్తున్నారు.

**ఆందోళనలు, రాజకీయ మద్దతు**

హెచ్‌సీయూ విద్యార్థుల ఆందోళనకు బీఆర్ఎస్ పార్టీ మద్దతుగా నిలిచింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ వివాదాన్ని త్వరగా పరిష్కరించాలని కొందరు రాజకీయ నేతలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన వివరణతో భూవివాదం ముగిసినట్లేనా, లేక ఇంకా కొత్త మలుపు తిరుగుతుందా అనేది చూడాల్సిన విషయంగా మారింది.

## మంత్రివర్గ విస్తరణపై తాను ఇప్పుడే ఏమీ మాట్లాడబోనని మంత్రి ఉత్తమ్



మంత్రివర్గ విస్తరణపై తాను ఇప్పుడే ఏమీ మాట్లాడబోనని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

**కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం?**

రాజకీయ వర్గాల్లో అందిన సమాచారం ప్రకారం, వచ్చే నెల 3వ తేదీన కొత్త మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ అధిష్ఠానం నలుగురు కొత్త నేతలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో, ఎవరు మంత్రివర్గంలో చేరుతారు అనే అంశంపై తీవ్ర చర్చ నడుస్తోంది.

**మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కనున్నవారెవరు?**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుంచి సుదర్శన్ రెడ్డికి, నల్గొండ జిల్లా నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మహబూబ్ నగర్ జిల్లా నుంచి వాకిటి శ్రీహరికి, ఆదిలాబాద్ జిల్లా నుంచి గడ్డం వివేక్‌కు అవకాశం దక్కే అవకాశముందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే, అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటనా వెలువడలేదు.

**రాజకీయ వర్గాల్లో ఆసక్తికర పరిస్థితి**

ఈ మార్పులతో పాటు మరికొందరికి అవకాశం కల్పించే విషయంపై కూడా చర్చ జరుగుతోంది. ప్రాంతీయ సమతుల్యత దృష్టిలో ఉంచుకుని మంత్రివర్గ విస్తరణ జరుగుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే, అధికారిక ప్రకటన వచ్చే వరకు ఈ అంశంపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

## రంజాన్ పవిత్రత త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక

- చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి,
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి...




నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 31::::రంజాన్ పవిత్రత త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా తాండూర్ లో సోమవారం ఖాంజపూర్ గుట్ట సమీపంలో గల ఆ-ఇలే-హదిస్ ఈద్గాలో, చెన్గెస్ పూర్ రోడ్ సమీపంలో గల ఈద్గాలో జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు. తాండూర్ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యం అని తెలిపారు. వేడుకలలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, ఈద్గా కమిటీ అధ్యక్షులు యూసుఫ్ ఖాన్, ఉపాధ్యక్షులు ఫసీయోద్దీన్, ప్రధాన కార్యదర్శి నసిర్ అహ్మద్, ట్రెజరర్ ఫకృద్దీన్ కైసర్, జాయింట్ సెక్రటరీ జుబేర్ లాల, సభ్యులు మోసిన్ ఖాన్, ముస్తఫా పటేల్, జిలాని, వసీం అక్రమ్, ఇమ్రాన్ తదితర ముస్లింలు సోదరులందరు అధికంగా పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గద్దె విజయ్ నేత



వనస్థలిపురం / నగర నిజం : టిడిపి తరపున బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేసిన గద్దె విజయ్ నేత , మాజీ ఎంపీ రాపోలు ఆనంద్ భాస్కర్‌ను వనస్థలిపురం పద్మశాలి సంక్షేమ భవనంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానం నిర్వహించి, తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత ఐక్యవేదిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్, రఘు, తెలంగాణ చేనేత ఐక్యవేదిక సంఘం సభ్యుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. గద్దె విజయ్ నేత చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ సందర్భంగా గద్దె విజయ్ నేత మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ కృషి చేస్తానని, ముఖ్యంగా చేనేత అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. చేనేత కార్మికులకు మద్దతుగా ఉంటానని ఆయన అన్నారు. రాపోల ఆనంద్ భాస్కర్ ,నాయకులు, సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ, గద్దె విజయ్ నేత ప్రజా సేవను కొనియాడారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని, ఈ సామాజిక సేవ మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

## తట్టి అన్నారం మమ్మదీయ మజీద్‌లో రంజాన్ వేడుకలు

### "ఈద్ ముబారక్"




తట్టి అన్నారం/నగరనిజం: తట్టి అన్నారం మమ్మదీయ మజీద్‌లో రంజాన్ వేడుకలు కన్నుల పండువగా నిర్వహించారు. ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" తెలియజేశారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ, మత సామరస్యాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని పేర్కొన్నారు. మతాలకు అతీతంగా అందరూ పరస్పర ప్రేమ, సౌహార్దంతో మెలగాలని, సమాజంలో శాంతి, స్థిరత్వం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. వేడుకల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ముస్లిం పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు, వివిధ రాజకీయ, సామాజిక నాయకులు, స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా మసీదు పరిసరాల్లో ప్రత్యేక అలంకరణలు, వెలుగుల కాంతులతో అలరించారు. పిల్లలు, యువత, వృద్ధులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## హయత్ బక్షి మజీద్‌లో రంజాన్ వేడుకలు

### "ఈద్ ముబారక్"



హయత్‌నగర్/నగరనిజం: పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హయత్ బక్షి మజీద్ వద్ద ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ప్రత్యేక ప్రార్థనల్లో విశాల సంఖ్యలో భక్తులు పాల్గొని ఆధ్యాత్మికతను అనుభవించారు. ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, మత పెద్దలు హాజరై ముస్లిం భక్తులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పండుగ సహనానికి, శాంతికి, ఐక్యతకు ప్రతీక అని వారు అభిప్రాయపడ్డారు. అన్ని మతాల ప్రజలు సామరస్యంతో ఉండాలనే సందేశాన్ని ఈ పర్వదినం అందిస్తుందని నాయకులు పేర్కొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు అనంతరం మజీద్ వద్ద భక్తులకు మిఠాయిలు పంపిణీ చేశారు. భక్తులు తమ ప్రార్థనలతో సమాజంలోని శాంతి, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని కోరుకున్నారు. రంజాన్ వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లు కుదుర్చినట్టు పోలీసులు వెల్లడించారు.



## 219 కోట్ల ట్రైకార్ బకాయి రుణాల విడుదలకు గిరిజన సంఘాల డిమాండ్

రంగారెడ్డి /నగరనిజం : తెలంగాణ గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండల కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నారు. 2019-2021 మధ్యకాలంలో రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.219 కోట్ల ట్రైకార్ బకాయి రుణాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ అంశంపై ప్రభుత్వాన్ని ఒత్తిడి చేయడానికి ఉదయం 10 గంటలకు జరగనున్న ఈ ధర్నాలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని గిరిజన సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గిరిజన సమాఖ్య, తెలంగాణ గిరిజన సంఘం, ప్రదేశ్ ఎరుకల సంఘం కలిసి ఈ కార్యక్రమానికి పిలుపునిచ్చాయి. తెలంగాణ గిరిజన సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మూడావత్ గోపి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,"లబ్ధిదారులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని పేర్కొన్నారు.

## హయత్‌నగర్‌లో "డాల్ఫిన్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్ " ఘనంగా ప్రారంభం




హయత్‌నగర్ /నగరనిజం: హయత్‌నగర్ కుంట్లూరు సమీపంలో డాల్ఫిన్ ఇండోర్ స్విమ్మింగ్ పూల్‌ను ఘనంగా ప్రారంభించారు. మహేందర్ రెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ భువనగిరి పార్లమెంట్ సభ్యులు బూర నర్సయ్య గౌడ్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బీజేపీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, హయత్‌నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్,జక్కిడి రఘువీరారెడ్డి, కొలన్ శివారెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోలన్ నరేందర్ రెడ్డి పాల్గొని స్విమ్మింగ్ పూల్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ, హైదరాబాద్ నగర పరిసరాల్లో ఆధునిక స్విమ్మింగ్ పూల్‌ల సంఖ్య పెరుగుతుండటం హర్షణీయమన్నారు. నగరంలో గ్రీన్ స్పేస్‌లు, క్రీడా వసతులు పెంచడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు ఇది దోహదపడుతుందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, యువత ఈతలో నైపుణ్యం సాధించేందుకు, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీలు ఎదుర్కొనేలా ప్రోత్సహించేందుకు ఇలాంటి సదుపాయాలు అవసరమని పేర్కొన్నారు. స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఈతపై ఆసక్తి కలిగిన వారందరికీ 5-స్టార్ స్థాయిలో ఆధునిక సౌకర్యాలతో కూడిన స్విమ్మింగ్ పూల్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. సీజనల్ కోర్సులతో పాటు ప్రొఫెషనల్ స్విమ్మింగ్ ట్రైనింగ్ కూడా అందుబాటులో ఉంచుతున్నామన్నారు. ప్రత్యేకంగా పిల్లలకు, మహిళలకు, వృద్ధులకు వేర్వేరు షెడ్యూల్‌లను రూపొందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సాదు శ్రీనివాస్, కోలన్ శివారెడ్డి నగర్ కాలనీ కమిటీ సభ్యులు అధ్యక్షులు కోలన్ నరేందర్ రెడ్డి ,ఉపాధ్యక్షులు కోలన్ దేవేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు నరసింహులు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కార్యదర్శి సిహెచ్ మహేష్, సహాయ కార్యదర్శి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, సహాయ కార్యదర్శి ఐత రాజు రాజు,సహాయ కార్యదర్శి బి చంద్రయ్య, కోశాధికారి ,ఏ శివ నాయక్ లీగల్ అడ్వైజర్,నాగభూషణం, కార్యవర్గ సభ్యులు వెంకట్ రెడ్డి, కేశవరెడ్డి శ్రీనివాస్,సురేందర్ రెడ్డి,జగన్మోహన్ రెడ్డి, యాకుబ్ రెడ్డి, వెంకటేష్, లింగరాజు, నరసింహారావు,మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, సీనియర్ నాయకులు జగదీష్ యాదవ్, టంగుటూరి నాగరాజు, అనిల్ కుమార్, నర్సింగ్, నరేందర్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, పిల్లలు,కాలనీ కమిటీ సభ్యులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ఇతర నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, పిల్లలు పెద్ద ఎత్తున హాజరై స్విమ్మింగ్ పూల్‌ను పరిశీలించారు. పాల్గొన్న అతిథులు కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఈత సౌకర్యాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు.





## శ్రీ ఆది జాంబవ సమాజ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీశైలానికి సమీపంలోని దొర్నాలలో ఏప్రిల్ 18న ఆది జాంబావ విగ్రహ భూమి పూజ కార్యక్రమం



దొర్నాల/ నగర నిజం : శ్రీ ఆది జాంబవ సమాజ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీశైలానికి సమీపంలోని దొర్నాలలో ఏప్రిల్ 18న ఆది జాంబావ విగ్రహ భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. అలాగే రామాయణ రచయిత్రి మొల్లమాంబ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం కూడా చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి విజయవాడ గన్నవరం లోని శ్రీ శ్రీ స్వామీ కమలానంద భారతిని వారి ఆశ్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దారివేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆముదాలపల్లి వెంకటనర్సింహా, హరికృష్ణ కలిసి స్వామీజీని ఆహ్వానించారు. కార్యక్రమంలో దొర్నాల వాస్తవ్యులు సీతా రెడ్డి, బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యుడు బోసుపల్లి ప్రతాప్ జాంబావ, బీజేపీ రాష్ట్ర నాయకుడు బచ్చిగళ్ళ రమేష్ జాంబావ, బీజేపీ జిల్లా నాయకుడు పారంద మహేష్ జాంబావ, బీజేవైఎం నాయకులు తంగిరాల అశోక్ రెడ్డి, బలిజపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో రంజాన్ ప్రార్థనలు ఘనంగా నిర్వహణ



రంగారెడ్డి/నగరనిజం: రంగారెడ్డి జిల్లా షాద్ నగర్, ఫరూక్ నగర్ లో రంజాన్ పండుగ సందర్భంగా సోమవారం ఈద్గా వద్ద భారీగా ప్రార్థనలు జరిగాయి. ముస్లిం సోదరులు వేలాదిగా తరలివచ్చి ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ముస్లిం సమాజంతో కలిసి పండుగను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేను పలువురు ప్రముఖులు ఈద్గా వద్ద కలుసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వారందరికీ స్వయంగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ మూసాపేట్ డివిజన్ మాజీ అధ్యక్షులు చున్ను పాష కి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన

### ఎర్ర యాకన్నా, అధ్యక్షులు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్.



కూకట్పల్లి మార్చి 31,(నగర నిజం ప్రతినిధి నగేష్) :రంజాన్ పండుగ హిందూ ముస్లింల ఐక్యతకు ప్రతీక అని కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. సోమవారం కూకట్పల్లి నియోజకవర్గం మూసాపేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చిన్ను పాష ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు యాకన్న తోపాటు జర్నలిస్టులందరూ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రంజాన్ పండుగ ముస్లిం సోదరీ సోదరులు అత్యంత పవిత్రంగా చేసుకునే పండుగ, హిందువులు ముస్లింలు ఐక్యతగా కలిసి మెలిసి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, తెలంగాణ కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆనందరావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సలహాదారులు కిషోర్ చారి, కోశాధికారి పుట్టి నాగేష్, జాయింట్ సెక్రెటరీ సుజాత, సభ్యులు హేమంత్ సాగర్, ప్రభాకర్ రెడ్డి, వినీల్ గౌడ్, కరుణ కుమార్, మహేష్ చారి తదితరులు పాల్గొన్నారు.



## కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు గడువు పెంపు ఎర్ర యాకన్న అధ్యక్షులు

కూకట్పల్లి, మార్చి 31,(నగర నిజం ప్రతినిధి నగేష్) :కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సభ్యత్వ నమోదు గడువు ను పెంచినట్లు అధ్యక్షులు ఎర్ర యాకన్న తెలిపారు. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని కొందరు సభ్యులు ఊర్లలోకి వెళ్లిన సందర్భంగా మన సభ్యుల కోరిక మేరకు ఏప్రిల్ 15వ తేదీ వరకు పొడగించినట్లు కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న ఒక ప్రకటనలో తెలిపారు.

## చింతగట్టు తాండ సేవాలాల్ జగదాంబ ఆలయానికి లక్ష రూపాయల విరాళం. అందజేసిన మాజీ జెడ్పిటిసి ఎమ్మె శ్రీలత సత్యనారాయణ



షాద్నగర్ ప్రతినిధి మార్చి 31 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని చింతగట్టు తండాలో నిర్మించిన సేవాలాల్ జగదంబ ఆలయానికి మాజీ జడ్పిటిసి ఎమ్మె శ్రీ లతా సత్యనారాయణ లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు. ఆ మొత్తాన్ని ఆమె సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిద్దాపూర్ బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్యా నాయక్ పిఎసిఎస్ డైరెక్టర్ ఎమ్మె అజయ్, ఎస్బి పల్లి బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు తదితరులు పాల్గొన్నారు.



## యువకుడు అదృశ్యం

నాగోల్, మార్చి 31,(నగరనిజం) : నగరంలో ఓ యువకుడు అదృశ్యమైన ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.జైపురి కాలనీ, నాగోల్‌కు చెందిన నీలిమా (28) అనే మహిళ తన భర్త విజయ్ కుమార్ (30) గల్లంతైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. 30 మార్చి ఉదయం 7 గంటలకు స్వీట్ కార్న్ కొనుగోలు కోసం ఆయన బయటకు వెళ్లారు. అయితే, ఆ తర్వాత తిరిగి ఇంటికి రాలేదు. కుటుంబ పోషణ కోసం వీరు నాలుగు చక్రాల గాడిపై స్వీట్ కార్న్ వ్యాపారం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.తన భర్తను పరిసర ప్రాంతాల్లో వెతికినా ఎటువంటి సమాచారం దొరకలేదని నీలిమా పేర్కొన్నారు. అదృశ్యమైన వ్యక్తి 5 అడుగుల ఎత్తు, ముదురు రంగు చర్మం కలిగి ఉండి, కన్నడ భాష మాట్లాడగలరని తెలిపారు.ఈ మేరకు ఆమె ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# చిలుకూరులో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

- **జామీయా మజీద్‌లో రంజాన్ వేడుకలు కన్నుల పండుగ జరిగాయి**
- **ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**



మొయినాబాద్ మున్సిపాలిటీ మార్చ్ 31(నగర నిజం)మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరులో సోమవారం నాడు ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు చివరి రోజైనా రంజాన్ పర్వదినాన్ని ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారుభక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ “ఈద్ ముబారక్” తెలియజేశారు.ఈ సందర్భంగా, ముస్లిం పెద్దలు మైనార్టీ కోఆప్షన్ మెంబర్ మక్బూల్ , మైమూద్, ఖదీర్, మాట్లాడుతూ,రంజాన్ అంటే పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు భక్తితో ఉపవాసరాలు చేసి రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి సోదరుడికి ఈద్ ముబారక్ తెలియజేశారు అందరూ బాగుండాలని మత సామరస్యాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ పరస్పర ప్రేమ, సౌహార్దంతో మెలగాలని, సమాజంలో శాంతి, స్థిరత్వం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.వేడుకల్లో స్థానిక , ముస్లిం పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు, , స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా మసీదు పరిసరాల్లో ప్రత్యేక అలంకరణలు, వెలుగుల కాంతులతో అలరించారు. ఈ కార్యక్రమంలో మైబూబ్, అహ్మద్ , జలీల్, నియాజుద్దీన్ , అజీముద్దీన్,పిల్లలు, యువత, వృద్ధులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న మెదక్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మదేవేందర్ రెడ్డి



(హావేళ్ళి ఘణపూర్ మండలం// మెదక్ నగర నిజం ప్రతినిధి) మార్చి 31. మెదక్ జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లోని ఈద్గా వద్ద మైనారిటీ సోదరులు రంజాన్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ వేడుకల్లో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి,అకిరెడ్డి కృష్ణారెడ్డి,మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ లు పాల్గొని ముస్లిం మతం పెద్దలకు, సోదరులకు రంజాన్ (ఈద్ ముబారక్) శు భాకాంక్షలు తెలియజేశారు. ఈద్గా వద్ద ముస్లిం మత పెద్దలు సర్దార్ మమ్మ హుస్సేన్, శంషుద్దీన్, మహ్మద్ అలీ, కురనోద్దిన్ యూసుఫ్ లు ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి, శేరి. సుభాష్ రెడ్డి లు మాట్లాడుతూ రంజాన్ పవిత్రత త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని అన్నారు.మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయన్నారు. అన్ని మతాల ప్రజలలు స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు.ముస్లిం సోదర సోదరీమణులంతా పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి. జగపతి, కృష్ణ రెడ్డి, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల.మల్లికార్జున్ గౌడ్, పట్టణ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, కొ కన్వీర్ కృష్ణ గౌడ్, జుబేర్ అహ్మద్, నాయకులు మహమ్మద్, ఫజిల్, మధు, మోహన్, నాగేందర్, సంతోష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి



(హావేళ్ళి ఘణపూర్ మండలం/ మెదక్ నగర నిజం ప్రతినిధి) మార్చి 31. మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని దౌలపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు శ్రీకాంత్ రెడ్డి తండ్రి డాక్టర్. రాజా శ్రీధర్ రెడ్డి ఆదివారం మరణించడం జరిగింది. ఈ విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి గారు, తాజా మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి గారు సోమవారం దౌలపూర్ గ్రామానికి చేరుకొని శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించారు. రాజా శ్రీధర్ రెడ్డి చనిపోవడం చాలా బాధాకరమన్నారు. శ్రీకాంత్ రెడ్డి కి మనోధర్యాన్ని తెలిపారు. అదేవిధంగా కొత్తపల్లి గ్రామానికి చెందిన పిఏసిఎస్ చైర్మన్ త్యార్ల. రమేష్ గారి సతీమణి త్యార్ల. సుజాత ప్రమాదవశాత్తు నిన్న మరణించడం జరిగింది, త్యార్ల. రమేష్ గారిని పరమర్శించారు. వారికి మనో ధైర్యాన్ని తెలిపారు. వీరి వెంట మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు. గడీల శ్రీనివాసరెడ్డి, తాజా మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచ్ లు ఆంజనేయులు, గురుమూర్తి గౌడ్. లింగారెడ్డి, తిరుపతి రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,నవీన్ గౌడ్, శ్రీనాథ్ రావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు వడ్ల.కుబేర్, నాయకులు సొంగ. దుర్గయ్య,చావా బాపారావు, కొత్త వెంకటేశం, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ల మల్లికార్జున గౌడ్, మెదక్ పట్టణ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ.ఆంజనేయులు, మరియు కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సురంగల్‌లో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

- **ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు**



మొయినాబాద్ మార్చ్ 31 (నగర్ నిజం)మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సురంగల్ లో సోమవారం నాడు ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు చివరి రోజైనా రంజాన్ పర్వదినాన్ని ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సురంగల్ లో ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు అలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.. ఈ సందర్భంగా మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ రంజాన్ అంటే పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు భక్తితో ఉపవాసరాలు చేసి రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి సోదరుడికి ఈద్ ముబారక్ తెలియజేశారు అందరూ బాగుండాలని వారు కోరుకున్నారు ప్రజాప్రతినిధులు, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు..ఈ కార్యక్రమంలో యండి ముయిల్సప్ సురంగల్ మైనార్టీ ఎండి.మహిబ్ భాయ్, ఎండి అమీర్ భాయ్, ఎండి పాషా,ఎండి ఇబ్రహీం, ఎండి అల్లి పాషా, ఎండి పక్కూర్, యండి జాంగిర్, మాజీ వార్డ్ సభ్యులు ఎండి ఇస్మాయిల్, ఎండి షఫీ, ఎండి సద్దాం, కాజా పాషా,ఎండి ఖదీర్, ఎండి ఇక్బాల్,యండి అసరా అషు, ఎండి హైమత్, ఎండి ఆదిల్ అతిక్, లతీఫ్, ఆరిఫ్, యండి అదిల్, యండి అతిప్, తదితరులు పాల్గొన్నారు, పాల్గొన్నారు.


## పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయానికి వెండి షటారిని బహుకరించిన చోడవరపు శ్రీనివాసరావు పార్వతి దంపతులు



ఖమ్మం : మార్చి 31, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటగిరి గ్రామం న్యూలక్ష్మీపురం లో ఉన్న పంచముఖ ఆంజనేయస్వామి దేవాలయానికి శ్రీ చోడవరపు శ్రీనివాసరావు – పార్వతి దంపతుల కొడుకు వంశీ కోడలు వెండి షటారి ని బహుకరించడం జరిగిందని దేవాలయ అర్చకులు రాజాచార్యులు పేర్కొన్నారు . ఇట్టి కార్యక్రమంలోవారి బంధుమిత్రులు పల్లి మల్లికార్జున్ , కుటుంబ సభ్యులు రామకృష్ణ , తోడేటి వీరభద్రం మరియు భక్త బృందం అందరు పాల్గొన్నారు . వెండి షటారి ఇచ్చినటువంటి కుటుంబ సభ్యులకు దేవాలయం అందరి తరపున దేవాలయ అభివృద్ధి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

## నిశ్చయ తాంబూలాల కార్యక్రమంలో పాల్గొన్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్





**ఖమ్మం : మార్చి 31, ( నగర నిజం బ్యూరో ):ఖమ్మం ఎదులాపురం మున్సిపాలిటీ, పెద్దతండా,అభయా టౌన్షిప్ కు చెందిన వీరన్న విరోజ గార్ల కుమార్తే నిశ్చయ తాంబూలాల కార్యక్రమం అభయా టౌన్షిప్ నందు పాల్గొని కాబోయే నూతన వధూవరులు, వీరన్న రాథోడ్ అనూష లను ఆశీర్వదించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం శేష్ రెడ్డి రవి కిరణ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు**

# ఇంటూరి రామారావు దశ దిన కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కందాల,



ఖమ్మం : మార్చి 31, ( నగర నిజం బ్యూరో): కూసుమంచి మండలం గోపాలరావుపేట గ్రామానికి చెందిన ఇంటూరి శేఖర్ బాబాయ్ ఇంటూరి రామారావు ఫోటోకు నివాళులర్పించి దశ దిన కార్యక్రమానికి హాజరై వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాలేరు నియోజవర్గ స్థాయి మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు స్థానికులు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన భరద్వాజ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ పీ.మల్లేష్, ప్రధాన కార్యదర్శి బీ.కుమార్



మొయినాబాద్,31(నగర్ నిజం):సర్వమతాల సంక్షేమమే ప్రజల సంక్షేమమని మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని భరద్వాజ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ పీ.మల్లేష్, ప్రధాన కార్యదర్శి బీ.కుమార్ లు పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకొని తమ ముస్లిం సోదరుడైన సయ్యద్ సలీం కుటుంబ సభ్యులను మొయినాబాద్ లోని వారి నివాసంలో కలిసి రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భరద్వాజ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ ప్రెసిడెంట్ పీ.మల్లేష్, ప్రధాన కార్యదర్శి బీ. కుమార్ లు మాట్లాడుతూ సర్వమతాల సంక్షేమే ప్రజల సంక్షేమమనీ వారు తెలిపారు. అందరూ సామరస్య పూర్వకంగా పండుగలు జరుపుకున్నప్పుడే రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు. వచ్చే పండుగలను అందరూ కలిసిమెలిసి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి బీ,కుమార్, ట్రెజరర్ నరసింహులు, ఆర్గనైజర్ నరేష్, కల్చరల్ ఇంచార్జీ సింగయ్య తదితరులు ఉన్నారు.

# ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ పండుగ సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసినవజ్రాల రమేష్





వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 31 వనపర్తి పట్టణలోని రంజాన్ పండుగ సందర్భంగా పురస్కరించుకొని సోమవారం నాడు మాజీ వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ముస్లింల సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ 24 వ వార్డు యువజన నాయకులు వజ్రాల రమేష్

# చిలుకూరులో ఘనంగా ఈద్ ఉల్ ఫితర్

- జామీయా మజీద్‌లో రంజాన్ వేడుకలు కన్నుల పండుగ జరిగాయి
- ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు



మొయినాబాద్ మున్సిపాలిటీ మార్చ్ 31(నగర నిజం )మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరులో సోమవారం నాడు ముస్లిం సోదరులు ఈద్ ఉల్ ఫితర్ (రంజాన్) పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.. ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లింలు చివరి రోజైనా రంజాన్ పర్వదినాన్ని ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారుభక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక నమాజ్ చేశారు. అనంతరం పరస్పరం ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" తెలియజేశారు.ఈ సందర్భంగా, ముస్లిం పెద్దలు మైనార్టీ కోఆప్షన్ మెంబర్ మక్బూల్ , మైమూద్, ఖదీర్, మాట్లాడుతూ,రంజాన్ అంటే పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు భక్తితో ఉపవాసరాలు చేసి రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి సోదరుడికి ఈద్ ముబారక్ తెలియజేశారు అందరూ బాగుండాలని మత సామరస్యాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు ఇలాంటి పండుగలు దోహదపడతాయని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా అందరూ పరస్పర ప్రేమ, సౌహార్దంతో మెలగాలని, సమాజంలో శాంతి, స్థిరత్వం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.వేడుకల్లో స్థానిక , ముస్లిం పెద్దలు, ఈద్గా కమిటీ సభ్యులు, , స్థానిక ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా మసీదు పరిసరాల్లో ప్రత్యేక అలంకరణలు, వెలుగుల కాంతులతో అలరించారు. ఈ కార్యక్రమంలో మైబూబ్, అహ్మద్ , జలీల్, నియాజుద్దీన్ , అజీముద్దీన్,పిల్లలు, యువత, వృద్ధులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# నక్సలైట్స్ పేర్లతో అమాయక ఆదివాసీలను క్రూరంగా బూటకపు ఎన్కౌంటర్

- కాల్చి చంపి శునకానందం పొందుతున్న మోడీ,అమిత్ షా విజయ్ శర్మ ,
- సీపీఐ ( యం ఎల్) సీపీ రెడ్డిపార్టీ జాతీయ కార్యదర్శి మండి పడ్డ మల్లేపల్లి ప్రభాకర్



హైదరాబాద్ మార్చి 31 (నగరనిజం న్యూస్ ): చత్తిస్ గడ్ రాష్ట్ర లోని సుకమా జిల్లా కెరెల్ పాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బూటకపు ఎన్కౌంటర్ ను సీపీఐ ( యం ఎల్) పార్టీ సిపి రెడ్డి పార్టీ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది దేశంలో ఉన్న పిడికెడు సంపన్నులు,టాటా,బిర్లా, అంబానీ, అదానీ, పోస్కో, వేదాంత,విదేశీ కార్పొరేట్ల కంపెనీల దోపిడీ దండకారణ్యంలో ఉన్న అపారమైన బాక్సైట్, నిది నిక్షేపాలు, రంగు రాలు విలువైన ఖనిజ నిక్షేపాల కోసం ఇంత మంది ఆదివాసీల ప్రాణాలు తీసే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎవరిచారని మండిపడ్డారు. ఆదివాసీ,అడవి, చట్టాలను తుంగలో తొక్కి దేశానికే మూల పురుషులైన అడివి పుత్రులను చంపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ లు శునకానందం పొందుతున్నారు , ఆదివాసీ బిడ్డలను చంపగలరేమో కానీ మార్క్స్ లెనినిజం సిద్ధాంతలను చంపలేరన్నారు. ఆకాశం, భూమి,దోపిడి వ్యవస్త ఉన్న వరకు నక్సలైట్స్ పుడుతూనే ఉంటారు ,దండకారణ్యని పూర్తి పోలీస్ కానిస్ట్రేషన్ క్యాంపు గా మార్చి, ఉన్న ఆదివాసీ బిడ్డలను పోలీస్ క్యాంపు లో నిర్బంధిస్తున్నారుఈ ఎన్కౌంటర్ లో పాల్గొన్న పోలీస్ లపై హత్య నేరం కింద కఠినంగా శిక్ష చాలని డిమాండ్ చేస్తున్నాంఈ రాజ్య హింసలకు వ్యతిరేకంగా మిగతా విప్లవ సంస్థలు అభ్యుదయ సంఘాలు ఐక్య ఉద్యమాలకు కలసి పీడిత ప్రజల హక్కుల కోసం ప్రజా ప్రత్య మయం ఉద్యమాలను నిర్మించాలన్నారు.

# ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు తరలివెల్లిన బీసీ శ్రేణులు

- ప్రత్యేక రైలుజెండా ఊపి ప్రారంభించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్





హైదరాబాద్ మార్చి 31 (నగరనిజం న్యూస్ )ఏప్రిల్ 2న ఢిల్లీలో జరిగే బీసీల పోరుగర్జన మహా ధర్నాకు సోమవారం హైదరాబాదు నుండి ప్రత్యేక రైలు ద్వారా వేలాదిగా బీసీ శ్రేణులు తరలివెల్లారు. హైదరాబాద్ చర్లపల్లి రైల్వే స్టేషన్ నుండి ఉదయం 10 గంటలకు బయలుదేరిన ప్రత్యేక రైలుజెండా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జాతి జనగణలో బీసీ కులగనన చేపట్టాలని, బీసీ రిజర్వేషన్లను 42 శాతం కు పెంచుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని ఈ పార్లమెంట్ సమావేశంలోని ఆమోదించాలని, తమిళనాడు తరహాలో 9వ షెడ్యూలో బీసీ రిజర్వేషన్లు చేర్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఏప్రిల్ 2న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లతో పాటు, అఖిలపక్ష రాజకీయ నేతలను కూడా ఆహ్వానించా మన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం తెలంగాణ రాష్ట్రంలో పోరాడి మొదటి మెట్టు సాధించాం ఇక బీసీ ఉద్యమాన్ని ఢిల్లీకి విస్తరిస్తున్నాం ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే కేంద్రం బీసీ బిల్లుకు ఆమోదం ముద్ర వేయాలి లేదంటే రెండో నెల జరిగే మహా ధర్నాతో బీసీల బలం ఏందో చూపిస్తాంబిజెపి పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదిస్తే రెండున విజయోత్సవ సభ నిర్వహిస్తామనీ తెలిపారు. లేదంటే దేశవ్యాప్త మరో మండల్ ఉద్యమానికి శ్రీకారం చుడతాం50% రిజర్వేషన్ల సీలింగుకు కాలం చెల్లింది అగ్ర వర్ణ రిజర్వేషన్లకు ఒక న్యాయం బీసీ రిజర్వేషన్లకు ఇంకొక న్యాయమా ? బిజెపి రాష్ట్రంలో బీసీ బిల్లుకు మద్దతు ఇచ్చి ఇప్పుడు ముస్లిం రిజర్వేషన్ల సాకుతో ఢిల్లీ బిజెపి ద్వంద విధానాలు అవలంబిస్తుంది బీసీ బిల్లు పై ఢిల్లీ పెద్దలను ఒప్పించి ఆమోదించే బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్లే బాధ్యత తీసుకోవాలి ఎన్నికల సమయంలో బిజెపి బీసీ సీఎం అంటూ ఇప్పుడు మాత్రం బీసీలకు సర్పంచ్ సీట్లు కూడా దక్కకుండా చేస్తుంది బీసీల ఢిల్లీ పోరుతో దేశంలో పెద్ద చర్చ జరిగేలా ఢిల్లీ గద్దె మీద కూర్చున్న పెద్దలు దిగివచ్చేలా బీసీ మహా ధర్నాను చేపడతామన్నారు.బీసీ ఉద్యమ చరిత్రలో మొదటిసారి ప్రత్యేక రైలు బండి ద్వారా వేలాదిమంది బిసి శ్రేణులు దేశ రాజధాని ఢిల్లీకి వెళ్లి చరిత్ర సృష్టించబోతున్నామన్నారు.

# నాడు ఆహార భద్రత చట్టం అమలు

- నేడు పేదలకు సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతే
- ఉగాది, రంజాన్ పర్వదినాన అమలు
- మైనార్టీల సంక్షేమానికి కట్టుబడిన కాంగ్రెస్ సర్కార్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి,31,(నగర నిజం): యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ ఆదేశాలతో నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఆహార భద్రతా చట్టం అమలు చేయగా, నేడు రాష్ట్రంలోని పేదలందరికీ సన్న బియ్యం పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతే అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదిన సందర్భంగా మైనార్టీలకు పండగ శుభాకాంక్షలు తెలుపుతూ, సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అట్టడుగు నిలిచిన మైనార్టీల అభ్యున్నతికి కట్టుబడి పని చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కాగా రాష్ట్ర చరిత్రలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మకం కానుండగా, దివంగత ప్రధాని ఇందిరాగాంధీ వెట్టి చాకిరి విముక్తి పథకం, ఆలాగే కూడు, గుడ్డ, ఇల్లు లక్ష్యంతో పేదలను తీర్చిదిద్దునట్లు స్పష్టం చేశారు. సామాజిక న్యాయం లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తూ పథకాలను నేరుగా వర్తింపజేస్తున్నట్లు చెప్పారు. అయితే గత కెసిఆర్ ప్రభుత్వ హయాంలో బియ్యం మాఫియా ఇష్టారాజ్యంగా మారగా, సాక్షాత్తు అప్పటి ఎమ్మెల్యేలు సీఎంఆర్ ధాన్యం, బియ్యాన్ని పక్కదారి పట్టించినట్లు ఆరోపించారు. ముఖ్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం రూ 10665 కోట్లు వెచ్చిస్తూ 2 కోట్ల 85 లక్షల మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరుస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులు త్వరలోనే అందించనున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల్లో పేదలకు గూడు కల్పించే లక్ష్యంతో రూ 5 లక్షల వ్యయంతో ఇండ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. 6 గ్యారంటీల అమలు, పంట రుణమాఫీ వంటి సాహసోపేత నిర్ణయాలతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల మన్ననలు పొందుతుండగా, ఉగాది, రంజాన్ పర్వదిన సందర్భంగా పేదలందరికీ సన్నబియ్యం పంపిణీ చేపట్టడం పట్ల పేదల నుండి హర్షం వ్యక్తం అవుతుందని అన్నారు. అలాగే గజ్వేల్ పట్టణంలో మజీద్ కమిటీ చైర్మన్ మతీన్ మరియు ఇతర మైనార్టీ పెద్దలు, ముస్లిం సోదరులకు ఆయన రంజాన్ పండగ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# గజ్వేల్‌లో చలివేంద్రం ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి,31,(నగర నిజం): ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఉపయోగపడతాయని టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అమర నాగేందర్ సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ ఎన్ సీ రాజమౌళి, మాజీ కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, నంగునూరి సత్యనారాయణ,ఐ వి ఎఫ్ రాష్ట్ర నాయకులు పబ్బా చంద్రశేఖర్, కటకం శ్రీనివాస్, కొడిప్యాక నారాయణ,జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ యువజన అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, గోలి సంతోష్, ఐ వి ఎఫ్ సిద్దిపేట జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్ తో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల శ్రీనివాస్ గుప్తా, అనంతరం శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ఎన్ సీ రాజమౌళి కుటుంబ సభ్యుల సౌజన్యంతో శివాలయానికి రిచ్యువల్ బెల్ ని ( గుడి గంట) బహుకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి, నిర్మాణంలో ఉన్న శ్రీ కమలం వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ నిర్మాణ పనులను సమీక్షించారు ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అందరికీ నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ, శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో అందరూ కోరుకున్నది నెరవేరాలని ఆకాంక్షించారు, ప్రతి ఒక్కరూ సేవా నిరతి కలిగి ఉండాలని ఎండాకాలం ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు ఆర్యవైశ్యులకు అండగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో అత్తెల్లి కిషన్, ఆదిమూలం నారాయణ, జె శేఖర్,ప్రసాద్, సామ శ్రీధర్,దొంతుల సత్యనారాయణ, సంపత్, కొమురవెల్లి ప్రవీణ్, నోముల మహేందర్, బాలేష్, సంతోష్ ,ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ నాయకులు ఆర్యవైశ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రంజాన్ మాసంలోనే... దివ్య ఖురాన్ ఆవిర్భావం

- పవిత్ర ఖురాన్ సర్వ మానవ సౌభ్రాత్వాన్ని బోధిస్తుంది
- దానధర్మాలు, జాతీయత,
- ధార్మికతల కలయిక రమదాన్
- ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మార్చి,31,(నగరనిజం): రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ ఆవిర్భవించగా, జకాత్, జాతీయత, ఆధ్యాత్మికతలను ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ బోధిస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఈద్గా మైదాన్ లో ముస్లిం సోదరులు, మున్సిపల్ తాజా మాజీ వైస్ చైర్మన్ జక్కియోద్దీన్ తదితరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ తో కలిసి ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్ష చేపట్టి భక్తిశ్రద్ధలతో అల్లాకు కృతజ్ఞతగా ప్రార్థనలు నిర్వహించి దానధర్మాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ఏ మతానికి చెందిన పండగలైనా మానవహితాన్ని బోధించే సందేశం దాగి ఉంటుందని, పవిత్ర ఖురాన్ కుడా అదే బోధిస్తుందని స్పష్టం చేశారు. ముస్లింలు జరుపుకునే పండుగలో రంజాన్ కు అత్యంత ప్రాధాన్యత ఉండగా, దేవుడి పట్ల కృతజ్ఞతగా ఉండి జకాత్ (దానధర్మాలు) చేయాలని ఖురాన్ బోధిస్తుందని చెప్పారు. ముఖ్యంగా మానవీయ విలువలు, పరోపకారం, సహనం, త్యాగం, కరుణ, దయార్థ హృదయం, సమానత్వం, సామరస్య వాతావరణం, జాతీయతలను రంజాన్ మాసం సూచిస్తుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని సోదర భావంతో ప్రతి ఒక్కరు మెలగాలని ఆయన ఆకాంక్షించారు.

# 22వ వార్డు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మెకానిక్ శ్రీను



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 31 వనపర్తి పట్టణంలోని 22 వ వార్డ్ ముస్లిం సోదరులు సోమవారం నాడు మెకానిక్ శ్రీను ఆఫీస్ కార్యాలయంలోని మర్యాదపూర్వకంగా కలుసుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొని అలిగానం చేసుకొని పవిత్ర రంజాన్ పండుగ భక్తిశ్రద్ధలతో నెల రోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ పండుగ ఈ జరుపుకుంటారు అన్ని అన్నారు మెకానిక్ శ్రీను వారి తో పాటు తెలియజేశారు ఈ సందర్భంగా మెకానిక్ శ్రీను మాట్లాడుతూ రంజాన్, ఉగాది పండుగలు ఒకే రోజు రావడం శుభ సూచకం అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో సత్తార్, వాజీద్ అలీ ఖాన్, సాజిద్ అలీఖాన్, మజీద్,ఆమెర్ వెంకటేష్,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 25వ వివాహ వార్షికోత్సవ వేడుక

- బిజెపి సీనియర్ జిల్లా నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి, సరిత రెడ్డి దాంపత్య జీవితానికి 25 వసంతాలు
- కన్నుల పండుగగా జరిగిన వేడుక శుభాకాంక్షల వెల్లువ



మొయినాబాద్ మున్సిపాలిటీ మార్చి 31(నగర నిజం )మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హిమాయత్ నగర్ మున్సిపల్‌లోని వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం చిలుకూరు మున్సిపాలిటీకి చెందిన బిజెపి సీనియర్ జిల్లా నాయకుడు గున్నాల గోపాల్ రెడ్డి, సరిత రెడ్డి దంపతులు తమ 25వ వివాహ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్ స్వామి పాల్గొని దంపతులను ఆశీర్వదించారు శుభాకాంక్షలు తెలిపారు ఈ ప్రత్యేకమైన కార్యక్రమాన్ని పురస్కరించుకుని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మండల నాయకులు, పెద్దలు మరియు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున హాజరై వేడుకను మరింత శోభాయమానం చేశారు. వేడుకలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకోగా, అతిథులు శాలువా, బొక్కెలు అందజేసి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి, గోపాల్ రెడ్డి, సరిత రెడ్డి దంపతులు అనేక సంవత్సరాలు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు.

# వెల్జాల్‌లో ఘనంగా రంజాన్ ప్రార్థనలు


- ఈద్గాకు భారీ ఎత్తున తరలివచ్చిన ముస్లిం సోదరులు



రంగారెడ్డి జిల్లా: నగర నిజం మార్చి 31 కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్ లో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం నాడు పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. ముస్లింలు పెద్ద ఎత్తున ఈద్గా వద్దకు తరలివచ్చారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఎం.ఏ.సయిద్, మస్జీద్ ఇమామ్ ఇంతియాజ్ మౌలానా, కరీం షా ఖాద్రి,మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు ముజి బుర్ రహ్మాన్ మాజీ ఉప సర్పంచ్ అజీజ్, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, గ్రామ పెద్దలు ఎండి సమద్, బాబర్, రజాఖ ఆలీ, ఎం.డి ఖయ్యూం, సదక్ ఆలీ, నయుం, యూసుఫ్, హయ్యూం, ఆరిఫ్, గులాం హుస్సేన్, రషీద్, ఖయ్యాం, అహ్మద్, రఫిక్, ఇమ్రాన్, ఆలిం బాబా, జాఫర్, మోహిన్, సలీం, ఖలీమ్,రహీం, సందాని, గౌస్, మైను, రిజ్వాన్, జాఫర్ అలీ, జావిద్,తాలిబ్,సమీ,బారి, ముజీబ్ , ఆఫ్తాబ్, సోహెల్, గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఘనంగా జెపి దర్గాలో రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్న చిన్నారులు





షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 31 నగర నిజం కొత్తూరు మండలంలోని జెపి దర్గాలో ముస్లింలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు.కొత్త దుస్తులు ధరించి మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ప్రత్యేక నమాజ్ నిర్వహించారు. మత పెద్దలు ఖురాన్ ప్రాముఖ్యతను వివరించారు.ముస్లింలను ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రంజాన్ స్పెషల్ షీర్‌కుర్మాను ముస్లింలు బంధుమిత్రులకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ రషీద్ ఖాన్, సిరాజ్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం

- సన్న బియ్యం ఇస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలిచిపోతుంది
- ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి, పౌరసరఫరా శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు
- దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్



అక్బర్ పేట భూంపల్లి మండలం, మార్చి,31,(నగర నిజం): మండల కేంద్రంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి కుటుంబానికి సన్న బియ్యం ఇవ్వాలన్న దృక్పథంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో కలిసి నిన్న ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని హుజూర్ నగర్ నియోజకవర్గంలో చారిత్రాత్మక సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ ఒకటి నుండి రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఈ పథకం వర్తిస్తుందని తెలియజేశారు. సన్న బియ్యం పంపిణీ పథకం ద్వారా రాష్ట్రంలోని 80% పైగా ప్రజానీకానికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. దేశంలోనే సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టిన తొలి రాష్ట్రంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చరిత్రలో నిలుస్తుందని తెలియజేశారు. ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి గౌరవ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డికి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మరియు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 10 సంవత్సరాలలో పీడీఎస్ బియ్యాన్ని మిల్లర్లు, దళారులు రీసైక్లింగ్ చేసి కోట్లు సంపాదించారని వాటికి చెక్ పెడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదవారి కడుపు నింపాలన్న లక్ష్యంతో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించింది అని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం తెలంగాణ రాష్ట్రంలో ఎప్పటికీ ఉంటుందని అలాగే ప్రజల గుండెల్లో కాంగ్రెస్ పార్టీ చిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు.

# -ఏప్రిల్ 27న పూలే - అంబేద్కర్ జాతర- -మహనీయుల జయంతి ఉత్సవాలు-

- మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్ లో
- పూలే - అంబేద్కర్ 5వ జాతర కరపత్రిక ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



మహబూబ్ నగర్ జిల్లా: నగర నిజం మార్చి 31 ఏప్రిల్ 27 న మహబూబ్ నగర్ పట్టణం లోని ఎం,బి,సి మైదానంలో నిర్వహించనున్న పూలే – అంబేద్కర్ 5వజాతర కర పత్రాలు సోమవారం నాడు మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు ఆవిష్కరించారు. మహబూబ్ నగర్ పట్టణం లోని అంబేద్కర్ కళాభవన్ లో పూలే – అంబేద్కర్ జాతర కర పత్రాలు ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పూలే– అంబేద్కర్ జాతర కరపత్రికను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పూలే – అంబేద్కర్ 5వజాతర ను విజయవంతం కావాలని ఆయన ఆకాంక్షించారు. జాతర కార్యక్రమానికి ప్రాముఖ్య సినీ రచయిత నిర్మాత హీరో సామాజిక ఉద్యమ నేత ఆర్ నారాయణ మూర్తి గారు, ప్రొఫెసర్ కాసిం ఏపూరి సోమన్న, గిద్దె రాంనర్సయ్య మరి ఎందరో ఈ కార్యక్రమంలో పాలుపంచుకోబోతున్నారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బోయపల్లి నర్సింహులు, వేంకట స్వామి, సామెల్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సిరసనోళ్ళ బాలరాజు,గువ్వ లక్ష్మణ్, యాదగిరి నాయక్, జంగయ్య, మాసయ్య, ఆది విష్ణు, విద్యావతి, బాబమ్మ, కృష్ణమ్మ, గంగమ్మ, నర్సింహులు, మ్యాతరి మధు, ఎం జె వినోద్, ఎన్ ఆంజనేయులు, కేశవులు రాజు ,ఎర్రమన్ను బాలరాజు మాదిగ, ఆది శ్రీనివాసులు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.



# చేగూర్ ఈద్గా వద్ద ఘనంగా రంజాన్ ఈద్ ముబారక్ తెలిపిన మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్

షాద్నగర్ ప్రతినిధి మార్చి 31 నగర నిజం నందిగామ మండలంలోనీ చేగూర్ గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలైబలై చేసుకున్నారు. అన్ని మత గ్రంథాల సారాంశం, వాటి ధర్మాలు ఒకటేనని తెలిపిన మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్,రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని అన్నారు. పేదలను ఆదుకోవడం, దాన ధర్మాలు చేయడం ఈ మాసం ప్రత్యేకత తెలిపి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ఎం భాస్కర్ గౌడ్, పెబ్బే శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎండి కాలేజ్, ఎండి అనాజ్, ఎండి ఖదీర్, ఎండి బాసిర్, ఎండి జాఫర్, ముస్లిం సోదరులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం కిరణ్ గౌడ్, నరేష్, వెంకట్ చారి, ప్రణవ్ గౌడ్, పవన్, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## నూతనంగా నిర్మించిన అయ్యప్ప దేవాలయంలో అయ్యప్ప పడిపూజ. కార్యక్రమానికి

- హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్.
- పడి వందనం దక్కించుకున్న సిద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి







షాద్నగర్ ప్రతినిధి మార్చి 31 నగర నిజం నందిగామ మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి దేవాలయంలో మొదటి మహాపడిపూజ కార్యక్రమాన్ని ఆదివారం రాత్రి శ్రీ శ్రీ శ్రీ గిరీష్ న్ నాయర్ గురుస్వామి మరియు అయ్యప్పస్వామి దేవాలయం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పడిపూజకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, హాజరయ్యారు.శ్రీ శ్రీ గిరీషన్ సతీషన్ నాయర్ గురుస్వామి కర కమలముల చే జరిగిన పడి పూజను వీక్షించేందుకుబి నియోజకవర్గంలోని నలుమూలల నుండి అయ్యప్ప స్వాములు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు., అయ్యప్ప స్వామికి మహా పడిపూజ కన్నుల పండుగగా కొనసాగింది.ఈ సందర్భంగా శ్రీ గిరీషన్ సతీషన్ నాయర్ గురుస్వామి మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన అయ్యప్ప టెంపుల్ ఆలయంలో పూజ ఉత్సవాన్ని జరపడం ఆనవాయితీగా కొనసాగుతుందని ఆయన తెలిపారు. నందిగామ అయ్యప్ప స్వామి దేవాలయంలో పడి పూజలు నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పడిపూజకు సహకరించిన కమిటీ సభ్యులకు, దాతలకు ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించి పడివందనం దక్కించుకున్న సిద్దాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎల్లారం శేఖర్ రెడ్డి పడి వందనాన్ని దక్కించుకొని భక్తిశ్రద్ధలతో పడి వందనం నిర్వహించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు.పడిపూజ ను వీక్షించేందుకు వేలమంది అయ్యప్పస్వామి మాల ధరించిన స్వాములు,భక్తులు హాజరయ్యారు.సహకరించిన దాతలకు శ్రీ గిరీషన్ నాయర్ గురుస్వామి శాలువాలతో,పులా మాలాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, శంషాబాద్ మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య, కొత్తూరు మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, చేగుర్ సింగిల్ విండో చైర్మన్ గొల్లపల్లి అశోక్, నందిగాం సింగిల్ విండో చైర్మన్ తోట రాజగోపాల్, మాజీ సర్పంచులు జెట్ట కుమార్ కుర్మా, కొమ్ము కృష్ణ, వెంకట్ రెడ్డి, శ్రావణ్ పట్వారి, జటావత్ రాజు నాయక్, కౌన్సిలర్లు కోస్గి శ్రీనివాస్, సోమ్లా నాయక్, చంద్రకళ రాజేందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు చంద్రపాల్ రెడ్డి, కుమారస్వామి గౌడ్, మాదారం అనురాధ కృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జంగ నరసింహ యాదవ్, అయ్యప్ప స్వామి ఆలయం కమిటీ సభ్యులు జిల్లెల్ల బాల్రెడ్డి, రామన్న,వావిలాల హరిజీవన్, లక్ష్మయ్య యాదవ్, కావేటి వీర మల్లేష్, బంటారం సుదర్శన్ గౌడ్,నవపేట్ శేఖర్ గౌడ్, ఎదిరే శ్రీకాంత్ గౌడ్, వెంకట్ రామ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో నారాయణ, నాట్కో శ్రీనివాస్, సి నరసింహ గౌడ్, బుయ్యని మల్లేష్ గౌడ్, కుమార్ గౌడ్, బంటారం జంగయ్య గౌడ్, చిన్ని చెట్టి కృష్ణ గౌడ్, వడ్ల శ్రీనివాస్ చారి, పబ్బే సుధాకర్, అంజి యాదవ్, ఆనంద గౌడ్, టెంపుల్ రవి, ఆర్ ఐ శ్రీనివాస్ గౌడ్, ప్రజా ప్రతినిధులు దేవాలయం కమిటీ సభ్యులు,పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు.

## కొత్తగాడి రెసిడెన్షియల్ హాస్టల్లో విద్యార్థులపై కక్ష సాధిస్తున్న ప్రిన్సిపాల్

- క్లాస్ టీచర్ పర్మిషన్ ఉన్నా విద్యార్థినీలను మనస్థాపానికి గురి చేస్తున్న ప్రిన్సిపాల్ సాయిలత
- విద్యార్థినిల పట్ల ఇంత క్రూరత్వం ఎందుకు?
- సమస్యలపై బయట చెప్పొద్దని విద్యార్థినిలపై ఒత్తిడి తెస్తున్న గెస్ట్ టీచర్ రాజేష్
- ప్రిన్సిపల్ ప్రవర్తనతో గజ గజ వణుకుతున్న విద్యార్థినీలు
- విద్యార్థినిలపై క్రూరంగా ప్రవర్తిస్తున్న ప్రిన్సిపాల్ పై విద్యార్థి సంఘాల ఆగ్రహం
- ప్రిన్సిపల్ సాయి లత పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు ఆవేదన






వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 31 నగరనిజం : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని వికారాబాద్ మున్సిపల్ కొత్తగాడికి చెందిన రెసిడెన్షియల్ హాస్టల్లో వరుసగా సంఘటనలపై సంఘటనలు జరుగుతూ వస్తూ ఉన్నాయని విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థినీల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం... గత కొన్ని రోజుల క్రితం వైస్ ప్రిన్సిపాల్ ఒత్తిడి తట్టుకోలేక విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించగా కాలు విరిగి ప్రాణాపాయస్థితి దక్కిందన్నారు. ఆ సంఘటన మరుగు కాకముందే మరో సంఘటన కొత్తగాడి రెసిడెన్షియల్ హాస్టల్లో చోటు చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నకాల సమయంలో కొత్తగాడి రెసిడెన్షియల్ హాస్టల్ విద్యార్థినిలు క్లాస్ టీచర్ పర్మిషన్ తీసుకొని వికారాబాద్ పట్టణంలో షాపింగ్ చేసుకొని తిరిగి హాస్టల్ కు రావడం జరిగిందని విద్యార్థినిల యొక్క తల్లిదండ్రులు విద్యార్థినిలు ఆరోపించారు. క్లాస్ టీచర్ పర్మిషన్ ఉన్న కానీ ప్రిన్సిపాల్ మాత్రం నా పర్మిషన్ లేనిది ఎలా బయటికి వెళ్తారని విద్యార్థినిలను కొడుతూ బూతులు తిట్టడం జరిగిందని విద్యార్థినిల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. విద్యార్థినిలను కొట్టడమైన తిట్టడమైన వారి బాగోగుల కోసం ఉండాలి కానీ కక్ష సాధింపు కోసం ఉండకూడదని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ హాస్టల్ మొత్తం పెత్తనం చెలాయించడం ఆ కక్ష మొత్తం విద్యార్థినిలపై తీసుకోవడం జరుగుతుందని విద్యార్థిని తల్లిదండ్రులు ఆరోపించారు. ప్రిన్సిపల్ హాస్టల్లో అనేక రకాలుగా విద్యార్థులను హింసిస్తున్న కానీ రాజేష్ కుమార్ అనే గెస్ట్ ఉపాధ్యాయులు ఈ విషయాలను ఎవరైనా బయట చెబితే మీ జీవితాలే నాశనం అవుతాయంటూ వారికి లేనిపోని భయాందోళన కలిగించి విద్యార్థినీలను మానసిక ఒత్తిడికి గురి చేయడం జరుగుతుందని ఆరోపించారు. విద్యాబుద్ధులు నేర్పవలసిన ఉపాధ్యాయులు కక్షల పేరుతో విద్యార్థినీలను వేధిస్తే ఆమెకి ఎలాంటి సంతోషం కలుగుతుందో అర్థం కావడం లేదని పేర్కొన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్లో సంఘటనలపై సంఘటనలు జరుగుతున్నా కానీ సంబంధిత అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వలన ఈ ప్రిన్సిపాల్ ఈ విధంగా తన ఇష్టానుసారమైన విదంగా ప్రవర్తిస్తుందని పేర్కొన్నారు. రెసిడెన్షియల్ హాస్టల్ లలో విద్యార్థులు మానసిక ఒత్తిడి నుంచి దూరం అవ్వాలంటే ఇలాంటి ఉపాధ్యాయులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తగిన న్యాయం చేయాలని తల్లిదండ్రులు ఆరోపించారు.

## శేరిగూడ భద్రయిపల్లి గ్రామంలో బీరప్ప ఆలయ నిర్మాణానికి రూ.1 లక్ష విరాళం ఈశ్వర మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్ ఎమ్మె మహేందర్ కుర్మా



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 31 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని శేరిగూడ భద్రయిపల్లి( ఎస్ బి పల్లి) గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీశ్రీశ్రీ బీరప్ప ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చి రూ.1 లక్ష రూపాయలు విరాళం అందజేశారు.ఆయనను ఆలయ కమిటీ సభ్యులతో పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ.. భగవంతుడి కార్యక్రమాలకు మనం ఎంత ఇచ్చిన తక్కువే భగవంతుడు మనకు ఇచ్చిన దాంట్లో కొంత మనం భగవంతుడి కార్యక్రమాలకు ఖర్చు పెట్టడంలో ఎంతో సంతోషం ఉంటుంది.నా చిన్న సహాయ అర్థంగా బీరప్ప ఆలయ నిర్మాణానికి పూజా కార్యక్రమాలకు లక్ష రూపాయలను అందించాను అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద కురుమ ఎమ్మె దర్శన్, సెల్ఓజి,బుడుగు శ్రీను,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెస్ సత్యనారాయణ,మాజీ ఉపసర్పంచ్ లు ఎమ్మె వెంకటయ్య,ఎమ్మె బాలరాజ్, ఎమ్మె నరసింహ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్తయ్య,కడాల శ్రీశైలం, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు కుమ్మరిగూడెం శ్రీశైలం,ఎమ్మె నరసింహ,ఎమ్మె అజయ్, గ్రామ కురుమ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి నరసింహ, కుమ్మరిగూడెం పాండు,ఎమ్మె ప్రవీణ్, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల జిల్లా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య
- మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్.





గద్వాల జిల్లా : నగర నిజం మార్చి 31 జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ధరూర్ మెట్టు గల ఈద్గా వద్ద సోమవారం నాడు రంజాన్ పర్వదినం కావున ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య.మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.. అనంతరం సరితమ్మ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో నెల రోజులపాటు కఠినమైన ఉపవాస దీక్షలు ముగించుకుని ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వానికి ప్రతీక అయిన రంజాన్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం సోదర సోదరీమణులందరికీ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్ రెడ్డి తరపున శుభాకాంక్షలు తెలిపారు.. అల్లా చూపిన మార్గంలో నడవాలని, అల్లా చల్లని దీవెనలు అందరికీ ఉండాలని సరితమ్మ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్లు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు

## గద్వాల అభివృద్దే మా ధ్యేయం పురాతన బావులను పునరక్షించాలి

- జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ.




గద్వాల జిల్లా: నగర నిజం మార్చి 31 జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో సోమవారం నాడు జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్ కు జెడ్పి మాజీ చైర్ పర్సన్,కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గం ఇంచార్జీ సరితమ్మ మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్మన్ బి.ఎస్.కేశవ్ తో కలిసి సరిత తిరుపతయ్య గద్వాల కొత్తబావిపై గత కొన్ని రోజుల నుండి రగడ జరుగుతున్న నేపథ్యంలో నేడు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేసినారు..కొందరు వ్యక్తులు కాంగ్రెస్ పార్టీ వ్యక్తులే ప్రమేయం ఉందని బయట ఊహగనాలు వస్తున్న నేపథ్యంలో మా పార్టీ అలాంటి వ్యక్తులను మద్దతు చేయదని గద్వాల అభివృద్దే మా ధ్యేయం అన్నారు. కొత్తబావిని యాదవిధి పరిస్థితికి తీసుకువస్తానాని గద్వాల ప్రజలు ఎవరు కూడా అధైర్యపడవద్దని ఆమె భోరోసా ఇచ్చారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారినైనా కాంగ్రెస్ పార్టీలో ఉపేక్షించే ప్రసక్తి లేదన్నారు..కలెక్టర్ బి.ఎం.సంతోష్ సానుకూలంగా స్పందిస్తూ రెండు మూడు రోజుల్లో సెలవు దినాలు ముగిసిన వెంటనే పురాతన బావుల సంరక్షణ కల్పిస్తూ ప్రభుత్వ ఆస్తులను కాపాడుతామన్నారు...ఈ కార్యక్రమంలో గద్వాల పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డిటిడిసి నర్సింహులు, అల్వాల రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ యాదవ్, పాతపాలెం ఆనంద్ గౌడ్, టిఎన్ఆర్ జగదీష్, డి.ఆర్.శ్రీధర్,కోటేష్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్,దడవాయి నర్సింహులు, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, మోహన్ రావు,బి.ఆర్.ఇమ్మనేయిల్,ధరూర్ రవి,కృష్ణయ్య యాదవ్, బంగి నవీన్,గోవింద్, అయ్యప్ప,రాజు నాయకులు తదితరులు ఉన్నారు

## ఫరూఖ్ నగర్ ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్,



షాద్నగర్ ప్రతినిధి మార్చి 31 నగర నిజం రంజాన్ సందర్భంగా ఫరూఖ్ నగర్ ఈద్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, క్రమశిక్షణ, దాతృత్వం ధార్మిక చింతనల కలయికే రంజాన్ పండుగ అని మాజీ ఎమ్మెల్యే అన్నారు. నెల రోజుల పాటు కఠినమైన ఉపవాస దీక్షలో ఉండి ఇవాళ పండుగను ఘనంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. చిన్నా పెద్దా అనేతేడా లేకుండా ఎక్కువ మంది ఉపవాస దీక్షలు చేశారు. ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగాలని అందరు సుఖ సంతోషాలతో బాగుండాలని అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, షాద్ నగర్ పట్టణ మాజీ కౌన్సిలర్లు, ఫరూఖ్ నగర్ మండల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

## రంజాన్ పండుగ సందర్భంగా భారీ బందోబస్తుతో ఏర్పాటు చేసిన కొత్తూరు సిఐ నరసింహారావు, రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కొత్తూరు సిఐ నరసింహారావు, కొత్తూరు ఎస్ఐ మురళి గౌడ్,

- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు





షాద్నగర్ ప్రతినిధి మార్చి 31 నగర నిజం రంజాన్ పండగ సోదరభావానికి ప్రతి కలని కొత్తూరు పోలీస్ స్టేషన్ సీఐ నరసింహారావు ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా భారీ బందోబస్తుతో ఏర్పాటు నిర్వహించారు. రంజాన్ వేడుకలు ముస్లిం సోదరులు నిర్వహించుకున్నారు మరియు కొత్తూరు సీఐ నరసింహారావు, ఎస్ఐ మురళి గౌడ్, మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాదగిరి, స్పష్టం చేశారు. సోమవారం కొత్తూరు మండల పరిధిలోని జెపి దర్గా ఆవరణలో ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన మురళి గౌడ్ . ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు యాదగిరి, మాజీ ఉప సర్పంచ్ శ్రీరాములు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాల్ నాయక్, మైనార్టీ నాయకులు సయ్యద్ తస్లీమ్ భాయ్, సయ్యద్ రషీద్, పలువురు ముస్లిం తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.



మెదక్ బ్యూరో/నగర నిజం: సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు నిర్ణీత గడువు లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలుమార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామన్నారు. గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ నగేష్ ఎల్డిఎం నరసింహమూర్తి, జెడ్పి సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, సంబంధిత మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువ ఆపదమిత్ర పథకం రాష్ట్రంలో విపత్తు ప్రతిస్పందనను బలోపేతం చేయడంలో దోహదపడుతుందనిఅదనపు కలెక్టర్ నగేష్ తెలిపారు.





మెదక్ బ్యూరో /నగర నిజం : తేదీ 31 .03.2025లి మెదక్: జిల్లా కేంద్రంలో టీఎన్జీవో కార్యాలయంలో200) మంది వాలంటీర్లకు తేది:-20-03-2025 నుండి 31-03-2025 వరకు 12 రోజుల పాటు శిక్షణ ముగింపు సమావేశానికి సోమవారం అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

- **ఈ ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి అదనపు కలెక్టర్ మాట్లాడుతూ..**

జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి ఆధ్వర్యంలోజిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం కేంద్ర ప్రభుత్వ పథకం అయినటువంటి ఆపద మిత్ర పథకంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు ఈ శిక్షణలో భాగంగా ప్రకృతి వైపరిత్యాలు సంభవించినప్పుడు అనగా వరదలు, భూకంపాలు, సునామీలు మరియు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు వాటిని ఎలా ఎదురుకోవాలి మరియు వాటి నుండి ప్రజల ప్రాణాలను మరియు వారి యొక్క ఆస్తులను ఎలా కాపాడాలి అనే వాటి పైన పూర్తిగా అవగాహన పొందారన్నారు.ఈ శిక్షణ కోసం 200 మంది వాలంటీర్లను రెండు బ్యాచ్ లుగా ఏర్పాటు చేసి భవన్ మరియు ప్రభుత్వ గిరిజన మహిళా డిగ్రీ కళాశాలలో గల సెమినార్ హాల్లో శిక్షణను ఇవ్వడం జరిగింది. శిక్షణ సమయంలో వాలంటీర్లకు ఉచితంగా బోజన సదుపాయం, వసతి సదుపాయం ఏర్పాటు చేయడమైనది అని తెలిపారు.ఈ శిక్షణలో అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ, మత్స్య శాఖ, ఇరిగేషన్, మెప్మా శాఖలకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు, మహిళా సంఘాల వారు మరియు యువతీ యువకులు ఈ శిక్షణలో వాలంటీర్లుగా శిక్షణ పొందాలని వివరించారుశిక్షణ పూర్తి చేసిన ఆపద మిత్ర వాలంటీర్లకు అదనపు కలెక్టర్ నగేష్ సర్టిఫికెట్ అందించినారు. . ఈ కార్యక్రమమలో ఆపద మిత్ర రాష్ట్ర నోడల్ అధికారి గౌతం, జిల్లా యువజన మరిఒయు క్రీడల అధికారి దామోదర్ రెడ్డి పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ నేత పారేపల్లి శ్రీనివాస్ గౌడ్ రంజాన్ శుభాకాంక్షలు

- **ఈద్గా వద్ద ముస్లిం మైనార్టీ సోదరులను మర్యాదపూర్వకంగా కలుసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్**





రాజేంద్రనగర్, మార్చి 31(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన ముస్లిం మైనార్టీ ప్రజలకు కాంగ్రెస్ నేత, తొండుపల్లి మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. సోమవారం నాడు పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి లో ముస్లిం సోదరులు ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్దకు చేరుకున్న స్థానిక మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్... ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినం సోదర భావానికి ప్రతీక వంటిదని పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం నేపథ్యంలో జాతి కారుతమ్య భేదాలు లేకుండా ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్

- **ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదగాలి**
- **రాజీవ్ యువ వికాసం పథకం ప్రగతిపై నిరంతరం ప్రతి సమీక్షిస్తా... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క**



మెదక్ బ్యూరో/ నగర నిజం : సంగారెడ్డి జిల్లా. రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే యువతను ప్రోత్సహించాలి. దరఖాస్తుదారులకు రెవెన్యూ అధికారులు కుల ఆదాయ దృవపత్రాలు వెంటనే మంజూరు చేయాలి...కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆన్లైన్లో దరఖాస్తు చేసిన దరఖాస్తు ఫారాలు ప్రజా పాలన కేంద్రాలలో సమర్పించాలి.జిల్లా అధికారులతో కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష. రాజీవ్ యువ వికాసానికి వీలైనంత ఎక్కువ మంది అర్హులు దరఖాస్తు చేసుకునే విధంగా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి రాజీవ్ యో వికాస పథకానికి సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రిన్సిపల్ సెక్రెటర్లు , జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుంది, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశించారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పదివేల కోట్లు ఖర్చు చేస్తుందని, అధికారులు అంతా మనసుపెట్టి పనిచేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రీమ్ ప్రాజెక్ట్ ఇది అని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం సమీక్షిస్తామని అన్నారు. సంగారెడ్డి నుండి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి జిల్లా అధికారులతో రాజీవ్ వికాసం పథకంపై సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ ఇతర వెనుకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి జిల్లాలో అత్యధిక సంఖ్యలో నిరుద్యోగ యువకులు దరఖాస్తు చేసుకునేలా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కుల ఆదాయ ధ్రువపత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే రెవెన్యూ అధికారులు కుల ఆదాయ ధ్రువపత్రాలు మంజూరు చేయాలన్నారు. రూ 50 వేల లోపు రుణం తీసుకున్న వారికి 100% రాయితీ , రూ లక్ష లోపు రుణం తీసుకున్న వారికి 90 శాతం రాయితీ, రెండు లక్షల వరకు రుణం తీసుకున్న వారికి 80% రాయితీ 2 లక్షల నుంచి నాలుగు లక్షల వరకు రుణం తీసుకున్న వారికి 70% రాయితీ లభిస్తుందని ఈ విషయంపై దరఖాస్తుదారులకు మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఈ పథకం ఒక కుటుంబంలో ఒక వ్యక్తికి మాత్రమే వర్తిస్తుంది అన్న విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ పథకం రూ.రెండు లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్న వారందరూ అర్హులన్నారు. రేషన్ కార్డు ఆధార్ కార్డు కుల ఆదాయ ధ్రువపత్రాలతో దరఖాస్తుదారులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని మండల పరిషత్ కార్యాలయాల లో, మున్సిపల్ కార్యాలయంలో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో తమ దరఖాస్తుల సంబంధిత పత్రాల కాపీలను అందజేయాలని కలెక్టర్ సూచించారు రెవెన్యూ అధికారుల వద్ద పెండింగ్ ఉన్న కుల ,ఆదాయ ధ్రువపత్రాలను వెంటనే అందజేయాలని కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ / గిరిజన సంక్షేమ శాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జగదీష్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రామాచారి,జిల్లా ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## గూడూరు,మక్తగూడ గ్రామంలో ముస్లిం సోదరులకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి



షాద్నగర్ ప్రతి ప్రతినిధి మార్చ్ 31 నగర నిజం కొత్తూరు మండల పరిధిలోని గూడూరు, మక్తగూడ గ్రామంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం పెద్ద ఎత్తున ఈద్గా వద్ద ప్రార్థనలు జరిగాయి. ముస్లిం సోదరులకు ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి హాజరై రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ మాసంలో నెల రోజులపాటు ఉపవాస దీక్షల కారణంగా ఎంతో మహత్యం ఉంటుందని వాటి వల్ల మానవాళి ప్రశాంతమైన జీవనం కొనసాగిస్తారని పేర్కొన్నారు. .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల పారం మాజీ కో ఆప్షన్ నెంబర్ సయ్యద్ వాజిత్ అలీ, సయ్యద్ ఖాదర్,సయ్యద్ అమీర్,,సయ్యద్ ఉమర్స మాజీ ఎంపిటి మోడీ దర్శన్, చాంద్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల బయలుదేరిన చాకలి దానిగుట్ట తండా తాజా మాజీ సర్పంచ్ జట్టవత్ రాజు నాయక్ ,





షాద్నగర్ ప్రతినిధి మార్చి 31 నగర నిజం నందిగామ మండల పరిధిలో రంగాపూర్, చాకల్ దానిగుట్ట తాండ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయం కొరకు అయ్యప్ప మాల ధరించి స్వామి వారి విగ్రహ ప్రతిష్ట వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం ఈరోజు సోమవారం రోజు ఇరుముడి కట్టుకొని శబరిమల బయలుదేరిన తాటి గడ్డ తండా తాజా మాజీ సర్పంచ్ రాజు నాయక్ మరియు లక్ష్మణ్ నాయక్, రంగాపూర్ నవపేట్ రామారావు గౌడ్, అయ్యప్ప టెంపుల్ ఆలయం వద్ద భారీ ఎత్తున శబరిమల బయలుదేరారు.

## పండుగలు ఐకమత్యానికి ప్రతీక వంటివి - శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్-

- **ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన డీసీపీ రాజేష్**







రాజేంద్రనగర్, మార్చి 31(నగరనిజం ప్రతినిధి):పండుగలు ఐకమత్యానికి, సోదర భావానికి ప్రతీక ఒంటివని శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ పేర్కొన్నారు. పండుగల సందర్భంగా మతసామరస్యం వెల్లి విరిసేలా శంషాబాద్ పరిధిలో ప్రజానీకం కలిసిమెలిసి జీవించడం అభినందనీయమన్నారు. సోమవారం నాడు రంజాన్ పర్వదినం నేపథ్యంలో శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్, ఏసిపి శ్రీనివాసరావు, ఆర్జిఐఏ ఇన్స్పెక్టర్ బాలరాజ్, శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ముస్లిం మైనార్టీ సోదరులను కలుసుకొని రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్.... రంజాన్ పండుగ సోదర భావానికి ప్రతీక వంటిదన్నారు. అల్లర్లకు తావు లేకుండా అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో కలిసిమెలిసి జీవించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. గంగ జమున తహజీబ్ మాదిరిగా తెలంగాణలో ప్రజలంతా సోదర భావంతో మెలగడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీసీపీ రాజేష్ శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు శంషాబాద్ జోన్ పరిధిలోని ముస్లిం మైనార్టీ ప్రజలకు రంజాన్ శభాకాంక్షలు తెలిపారు.

# శంషాబాద్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు

- ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నేత జెల్లపల్లి నరేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ పట్టణ అధ్యక్షుడు సంజయ్ యాదవ్
- ఈద్గాల వద్ద ముస్లిం సోదరులను కలుసుకున్న కాంగ్రెస్ నేతలు
- గట్టి భద్రతా చర్యలు చేపట్టి పోలీసులు






రాజేంద్రనగర్, మార్చి 31(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలంలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం నాడు పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులు.... ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సోమవారం నాడు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఈద్గా లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అదేవిధంగా శంషాబాద్ మున్సిపాలిటీ తో పాటు మండలంలోని తొండుపల్లి, నర్కూడ, పెద్ద షాపూర్, జూకల్, కొత్వాల్ గూడ, చిన్న గొల్లపల్లి, చిన్న గోల్కొండ, పెద్ద గోల్కొండ, పాల్మాకుల్, సాతంరాయి గ్రామాల్లో ఈద్గాల వద్దకు చేరుకున్న ముస్లిం మైనార్టీ సోదరులు... ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఒకరికొకరు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మరోవైపు రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ ఎస్టీ సెల్ వైస్ చైర్మన్ జెల్లపల్లి నరేందర్, శంషాబాద్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్, శంషాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నేత బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్ శంషాబాద్ లోని ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ సోదరులు సభ కుటుంబ సభ్యులకు చెందిన సమాధుల వద్దకు చేరుకొని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మరోవైపు రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని శంషాబాద్ సహా మండలంలోని వివిధ ప్రాంతాల్లో ఈద్గాల వద్ద పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్, అడిషనల్ డీసీపీ రామ్ కుమార్ ఆదేశాల మేరకు శంషాబాద్ ఏసిపి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు బాలరాజు, నరేందర్ రెడ్డి సారధ్యంలో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం మైనార్టీ సోదరుల ప్రత్యేక ప్రార్థనల నేపథ్యంలో శంషాబాద్ లోని వివిధ ప్రాంతాల్లో ఈద్గాల వద్ద ఆధ్యాత్మిక శోభ నెలకొంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు బొబ్బిలి కిష్టయ్య ముదిరాజ్, రాచమల్ల జగన్ మోహన్, తొంట గౌతమి అశోక్, గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు, పెద్దగండు శ్రీధర్, శ్రీనివాస్, అక్రమ్ ఖాన్, బొబ్బిలి శేఖర్ ముదిరాజ్, ఉమామహేశ్వర్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనం విజయవంతం చేయాలి

- కెపిహెచ్బి రోడ్ నెంబర్ వన్ గాంధీ విగ్రహం వద్ద టీజేఎఫ్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి ఓయూ జేఏసీ నాయకులు దరువు అంజన్న చేతుల మీదుగా గోడ పత్రిక ఆవిష్కరణ



కూకట్ పల్లి, మార్చి 31,(నగర నిజం ప్రతినిధి) : తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13వ తేదీ ఆదివారం రోజున సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి, ఓయూ జేఏసీ నాయకులు దరువు అంజన్న, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్నలు తెలిపారు. గత ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ జర్నలిస్టుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని తెలంగాణ జర్నలిస్టు ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు మోహన్ బైరాగి ఆరోపించారు. సోమవారం కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం వాల్పోస్టర్ ను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి జేఏసీ నాయకులు దరువు అంజన్న చేతుల మీదుగా గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఏప్రిల్ 13వ తేదీ తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలు అక్రిడేషన్ కార్డ్స్, హెల్త్ కార్డ్స్, ఇంటి స్థలాలు, జర్నలిస్టుల టవర్స్ వంటి హామీలు తుంగలో తొక్కారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటిన ఇప్పటి వరకు జర్నలిస్టులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. అనంతరం కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకన్న మాట్లాడుతూ, ఏప్రిల్ 13న జర్నలిస్టులు ఆత్మీయుల సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని తెలిపారు, ఈ కార్యక్రమంలో మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ దప్పు రామస్వామి, తెలంగాణ కేబుల్ చానల్స్ రిపోర్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనందరావు, కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ సలహాదారులు కిషోర్ చారి, కోశాధికారి నగేష్, %బ%జాయింట్ సెక్రెటరీ సుజాత, సభ్యులు మహేష్ చారి, కరుణ కుమార్, హేమంత్ సాగర్, వినీల్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయతకు.. అనురాగాలకు ప్రతీక రంజాన్

- పలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు
- వివిధ గ్రామాల్లో సామాజిక కార్యక్రమాలు
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా రంజాన్ వేడుకలు



ఇబ్రహీంపట్నం, మార్చి 31 ( నగరనిజం ) : నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేసి ఉపవాస దీక్షల విరమణ మరుసటి రోజున రంజాన్ పండుగను ఘనంగా జరుపుకుంటారు. రంజాన్ పండుగను ఈద్ ఉల్ ఫితర్ పండుగగా కూడా ముస్లింలు పిలుచుకుంటారు. నెల పొడుపుతో రంజాన్ ఉపవాస దీక్షలు విరమించి మరుసటి దినాన్ని ఈద్-ఉల్-ఫితర్ పండుగగా కొలుస్తారు. అల్లా రక్షణ, కరుణ అందరూ పొందాలన్న సదాశయంతో ఈద్గాలో బారులు తీరి పండుగ రోజున నమాజు చేస్తారు. కొత్త బట్టలు, పరిమళ ద్రవ్యాలతో వాతావరణమంతా ఆహ్లాదకరంగా ఉంటుంది. ధనిక, పేద తారతమ్యం లేకుండా సహృదయాలతో సద్భావనలతో ఆలింగనం చేసుకుంటారు. నెల రోజులపాటు నిష్ఠతో ఉపవాస దీక్షలు చేసి మరుసటి రోజున రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల్లో ముస్లిం సోదరులు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరినొకరు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు నేతలు ముస్లిం సోదరుల దగ్గరికి వెళ్లి రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేసి ఆలింగనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా ప్రజా ప్రభుత్వం.. ?

- హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములు అన్యాక్రాంతం
- కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం
- ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్
- ఇబ్రహీంపట్నంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం




ఇబ్రహీంపట్నం, మార్చి 31 ( నగరనిజం ) : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని వేలం వేయడానికి ప్రభుత్వం పూనుకోవడం దుర్మార్గమని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.శంకర్ అన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం పాషా,నరహరి స్మారక కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని యూనివర్సిటీ విద్యార్థులు పనిచేస్తున్న జేసీబీ, బుల్డోజర్లను అడ్డుకుంటే విద్యార్థులపై అత్యంత క్రూరంగా ఈడ్చుకుంటూ అరెస్ట్ చేసిన తీరు దుర్మార్గం అన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న యూనివర్సిటీ భూములపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కన్ను పడిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 3 నెలల్లోనే రాజేంద్రనగర్ లో ఉన్న అగ్రికల్చర్ యూనివర్సిటీ భూమిని హైకోర్టు కోసం కేటాయించారన్నారు. నేడు రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలో ఉన్న హైద్రాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని లాక్కొని వేలం వేస్తూ యూనివర్సిటీ భూమి కార్పొరేట్ కంపెనీలకు అప్పనంగా అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ భూమి ఎక్కడ లేదన్నట్టుగా, విశ్వవిద్యాలయాలకు కేటాయించిన ప్రభుత్వ భూములను లాక్కుంటుందన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఉన్న భూములు అత్యంత విలువైనవని, వాటిపై కాంగ్రెస్ ప్రభుత్వం కన్ను పడిందన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ లో ఉన్న రామోజీ సిటీ యాజమాన్యం 370 ఎకరాల భూమి కాజేయడానికి ప్రయత్నం చేస్తుందని, ఆ భూమిని కాపాడాలని డిమాండ్ చేశారు. రేపటి విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విశ్వవిద్యాలయాల భూమిని వేలం వేయకుండా ఆపాలని నిరసనలు చేస్తే విద్యార్థులని చూడకుండా ఈడ్చుకెళ్ళడం బాధాకరమన్నారు. అరెస్టులు చేయడం, విద్యార్థులను ఈడ్చుకుంటూ వెళ్ళడం ఇదేనా ప్రజా ప్రభుత్వం అని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో ప్రభుత్వ భూములను కాపాడుతున్నామని జబ్బలు చర్చుకునే ప్రభుత్వం, ఈ భూమి ఎందుకు వేలం వేస్తుందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం తీరు, కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. భూముల వేలం ప్రక్రియను వెంటనే నిలిపి వేయాలన్నారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చరణ్, శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు వంశీ పాల్గొన్నారు.

# పిల్లలు చదువుతోపాటు కళా,సాంస్కృతిక రంగాల్లో రాణించాలి

- ప్రపంచంలో చదువు ఒక్కటే శక్తివంతమైనది
- ఎస్ఎస్ బ్లూమ్స్ స్కూల్ లో విలువలతో కూడిన విద్య
- చిన్నపిల్లలు టీవీలకు, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండాలి
- తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి
- ఘనంగా ఎస్ఎస్ బ్లూమ్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు
- చూపరులను ఆకట్టుకున్న పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు





ఇబ్రహీంపట్నం, మార్చి 31 ( నగరనిజం ) : ప్రపంచంలో చదువు ఒక్కటే శక్తివంతమైనదని తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి అన్నారు. చిన్నపిల్లలు చదువుతో పాటు కళా,సాంస్కృతిక రంగాల్లో రాణించాలన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపల్ 4వ వార్డులోని సాయినగర్ కాలనీలో ఎస్ఎస్ బ్లూమ్స్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు తాజా మాజీ కౌన్సిలర్ వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... ఎస్ఎస్ బ్లూమ్స్ స్కూల్ లో కేవలం మార్కులు ఒక్కటే కాదని, చక్కటి క్రమశిక్షణ కూడా నేర్పుతారన్నారు. సమాజంలో మంచి చెడులను చిన్నప్పటి నుంచే తెలిపే బాధ్యత తల్లిదండ్రులదేనని అన్నారు. పాఠశాల నుండి దేశానికి అవసరమయ్యే వ్యక్తులు తయారవుతారన్నారు. గురువులు గర్వపడే విధంగా చిన్నపిల్లలు ఎదగాలన్నారు. చిన్నపిల్లలు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలో పాల్గొనాలన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఇష్టంగా చదవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆస్తులు, అంతస్తులు మనిషి జీవితాన్ని నిర్దేశించలేవనీ, కేవలం చదువుతోనే మనిషి జీవితంలో వెలుగులు నిండుతాయని, తరగని ఆస్తి చదువు అన్నారు. చదువంటే కేవలం పుస్తక పరిజ్ఞానమే కాదు ఆటలు, క్రమశిక్షణ, మానవీయ, నైతిక విలువలు నేర్చుకోడమే అసలైన విద్య అన్నారు. పాఠశాల అనేది దేశ భవిష్యత్తును నిర్దేశించే స్థలం అన్నారు. చిన్నపిల్లలు టీవీలకు, స్మార్ట్ ఫోన్లకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. పిల్లలకు మంచి పౌష్టిక ఆహారంతో కూడిన ఆహారాన్ని అందించాలన్నారు. పిల్లలపై నిరంతరం దృష్టి సారించాలన్నారు. చిన్నపిల్లలు ఇష్టపడి చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. గురువుల సూచనలు పాటిస్తూ, ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, దేశం గర్వపడే విధంగా పిల్లలు ఎదగాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్యను, విలువలతో కూడిన అభివృద్ధిని ప్రోత్సహిస్తూ ప్రతి అంశంలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యా విలువలను పాటిస్తున్న విద్యాసంస్థగా ఎస్ఎస్ బ్లూమ్స్ స్కూల్ ఉందని కొనియాడారు. చిన్నపిల్లలను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని వారు అభినందించారు. అనంతరం స్కూల్ చైర్మన్ సురేష్, శేకర్ రెడ్డిలు మాట్లాడుతూ... చిన్నపిల్లల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే మా స్కూల్ యొక్క లక్ష్యం అన్నారు. చిన్నపిల్లలను అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. పిల్లలు మంచి వారితో స్నేహం చేసేలా తల్లిదండ్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. మా స్కూల్లో ఉన్నతమైన విద్యతో పాటు చక్కటి క్రమశిక్షణతో కూడిన ఆటపాటలు పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. అతి తక్కువ ఫీజులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. మంచి విద్యతోపాటు చక్కటి నడవడికను నేర్పుతున్నట్లు వివరించారు. అనంతరం పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం స్కూల్ యాజమాన్యం ముఖ్య అతిథిగా హాజరైన వద్దేపల్లి విద్యా విజేందర్ రెడ్డిని, తదితరులను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్, ఎస్ఐ వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- గ్రీన్ ఫార్మాసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు
- కురుమిద్దలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు



ఇబ్రహీంపట్నం, మార్చి 31 ( నగరనిజం ) : వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రీన్ ఫార్మాసిటీ సీఐ లిక్కి కృష్ణంరాజు అన్నారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పరిధిలోని కురుమిద్ద గ్రామంలో సోమవారం సాయంత్రం పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ... వాహనదారులు తప్పకుండా రోడ్డు నియమ,నిబంధనలు పాటించాలన్నారు. ప్రయాణికులు డ్రైవింగ్ చేసేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పకుండా పెట్టుకోవాలన్నారు. వాహనదారులు తప్పకుండా లైసెన్స్, ఆర్సీ, పొల్యూషన్, ధృవపత్రాలను వెంట ఉంచుకోవాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దన్నారు. రోడ్డు ప్రమాదాల దృష్ట్యా భద్రత దిశగా నియమాలు పాటించాలన్నారు. నిబంధనల ప్రకారం లైసెన్సులు కలిగి ఉండాలన్నారు. అతి వేగంగా ప్రయాణించి ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు తేవద్దని, ప్రమాదంలో పడొద్దని అన్నారు. వాహనాలను నెంబర్ ప్లేటు, సరైన పత్రాలు లేకుండా తిప్పితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డ్రైవింగ్ లో నిర్లక్ష్యం పనికిరాదని చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు నినాదంగా పోవాలన్నారు. మద్యం సేవించి పట్టుపడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రయాణికులు, వాహనదారులు తప్పకుండా రోడ్డు నియమ,నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనాల తనిఖీల్లో ఎస్ఐ తేజంరెడ్డి, పోలీసులు ఉన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడి మృతి



ఇబ్రహీంపట్నం, మార్చి 31 ( నగరనిజం ) : తాటిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మంచాల మండలంలోని ఆరుట్లలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన పాశం బుచ్చయ్య గౌడ్ ( 65 ) గీత కార్మికుడు ఎప్పటిలాగే కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదవశాత్తు మోకు జారిపోవడంతో కిందపడి తీవ్ర గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడికి ఇద్దరు కూతుర్లు, ఇద్దరూ కుమారులు ఉన్నారు. మృతి చెందిన బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని స్థానికులు కోరారు. ప్రభుత్వమే ఆ కుటుంబానికి అండగా నిలబడాలన్నారు. మృతుడి కుటుంబాన్ని పలువురు నాయకులు పరామర్శించారు.

## జెపి దర్గాలో ముస్లిం సోదరులకు తస్లీమ్ భాయ్‌కి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కొత్తూరు మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పి యాదగిరి



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 31 నగర నిజం రంజాన్ మాసంలోనే దివ్య ఖురాన్ ఆవిర్భవించగా, జకాత్, జాతీయత, ఆధ్యాత్మికతలను ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ బోధిస్తుందని కొత్తూరు మండల్ టిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు పి యాదగిరి అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జెపి దర్గా ఆవరణలో ఈద్గా ముస్లిం సోదరులు, తస్లిం భాయ్, సయ్యద్ రషీద్, తదితరులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పి యాదగిరి. మాజీ ఉప సర్పంచ్ శ్రీరాములు యాదవ్, మరియు గోపాల్ నాయక్, తో కలిసి ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్ష చేపట్టి భక్తిశ్రద్ధలతో అల్లాకు కృతజ్ఞతగా ప్రార్థనలు నిర్వహించి దానధర్మాలు చేయడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.

# ' ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలి '

### పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఈదమ్మల బలరాం కుంట్లూర్ లో రియల్ ఎస్టేట్ కార్యాలయం ప్రారంభం



ఇబ్రహీంపట్నం, మార్చి 31 ( నగరనిజం) : ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఈదమ్మల బలరాం అన్నారు. పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలోని కుంట్లూర్ గ్రామంలో అల్లంపల్లి మహేష్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న చాణక్య ప్రాపర్టీస్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధితో వివిధ వ్యాపార రంగాలలో రాణించి, యువతకు ఉపాధి కల్పించే విధంగా ముందుకు సాగాలని సూచించారు. అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. వ్యాపార రంగంలో రాణించేందుకు శ్రమించాలని, దానితో ఉపాధి పొందడంతో పాటు మరో నలుగురికి ఉపాధి చూపించిన వారవుతారని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రణాళిక బద్దంగా ఎదిగి తమ ఆర్థిక స్థిగతులను మెరుగుపరుచుకోవాలని అన్నారు. వ్యాపారులను మోసం చేయకుండా నమ్మకంగా వ్యాపారం చేసుకోవాలన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ స్వశక్తితో ఎదగాలని, వారికి తమ అండదండలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అల్లంపల్లి మహేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారం రంగంలో మరింతగా ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మహేష్ ముఖ్య అతిథిగా హాజరైన మాజీ చైర్మన్ ఈదమ్మల బలరాం, తదితరులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు చామ నరేందర్ రెడ్డి, బుగ్గరాములు, జోర్క రాము, జగన్, లింగస్వామి, రవి, బాబు, శివ, వెంకటేష్, నాగరాజు, నాగేంద్ర, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మధు ఎంటర్‌ప్రైజస్ కార్యాలయం ప్రారంభోత్సవం

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న వజ్రష్ యాదవ్, పోగుల నరసింహారెడ్డి పలువురు కాంగ్రెస్ నేతలు**





మేడ్చల్ జిల్లా మేడిపల్లి మార్చి 30 నగర నిజం : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పిఎన్టి కాలనీలో మధు ఎంటర్‌ప్రైజస్ కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తోట వజ్ర ష్ యాదవ్, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సింగిరెడ్డి పద్మా రెడ్డి, సీస వెంకటేష్ గౌడ్, సీస వెంకటేష్ గౌడ్, చీరాల నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పూలకాండ్ల జంగారెడ్డి, సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సింగిరెడ్డి జగ్గారెడ్డి, మేకల శ్రీనివాస్ గౌడ్, ఆసర్ల బీరప్ప, నంగూరి నాగరాజు, గుండు శ్రీహరి, మహేష్ గౌడ్, తదితరులు పాల్గొని మధు ఎంటర్ప్రైజెస్ దినదిన అభివృద్ధి చెంది వినియోగదారులకు అత్యుత్తమ సేవలను అందించాలని కోరుకుంటూ యజమాని నల్ల మాస మధుసూదన్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# ఉగాది సందర్భంగా ప్రారంభమైన ఏపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించిన చంద్రశేఖర్ రెడ్డి





నగర నిజం /:మహబూబ్ నగర్ జిల్లా, ఆత్మకూరు మండలం,ఆరేపల్లి గ్రామంలో ఈరోజు ఉగాది,పర్వదినాన్ని పురస్కరించుకొని సందర్బంగా ప్రారంభమైన 'ఎ పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ ' కి ముఖ్య అతిథిగా చంద్రశేఖర్ రెడ్డి పాల్గొనడం జరిగింది.ఈ సందర్బంగా ,ఆయన మాట్లాడుతూ, క్రీడల వల్ల మానసికంగా శారీరకంగా ,ఉత్సాహాన్ని కలిగిస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా క్రీడల వైపు,దృష్టి సారించాలని సూచించారు.పోటీల్లో గెలుపొందిన విజేతలకు ,బహుమతులు అందజేశారు ,తధానంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ లక్ష్మీకాంత్ రెడ్డి, ప్రస్తుత సర్పంచ్ యుగంధర్ రెడ్డి,ఎంపిటిసి కోటేష్ , ఏరియా ఎస్ ఐ, నాయకులు నాగన్న, సూరి, ఉప సర్పంచ్ తిరుపతన్న, దేవన్న, లక్ష్మణ్, శ్రీను మరియు మా ఊరి,ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన మొహమ్మద్ అమిరుద్దీన్



**హయత్ నగర్/నగర నిజం : హయత్ నగర్ లోని జాఫ్రాని హలీం సెంటర్ ప్రొప్రైటర్ మొహమ్మద్ అమిరుద్దీన్ అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ అల్లా దయ వల్ల ప్రజలందరూ బాగుండాలని కోరారు.**

# ఆర్యవైశ్య సంఘం గ్రీన్ హిల్స్ కాలనీ ఆధ్వర్యంలో విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం










ఆర్కే పురం/నగర నిజం : ఆర్యవైశ్య సంఘం గ్రీన్ హిల్స్ కాలనీ ఆధ్వర్యంలో ఉగాదిని పురస్కరించుకుని ప్రఖ్యాత అంతర్జాతీయ జ్యోతిష వాస్తు సంఖ్యా హస్త ఆగమ ఖగోళ గణిత శాస్త్ర పండితులు పంచాంగ కర్త బ్రహ్మశ్రీ డాక్టర్ నాయకంటి మల్లికార్జున శర్మ సిద్ధాంతి గ్రీన్ హిల్స్ కాలనీ రోడ్ నెంబర్ 2 లోని టి.ఎన్.ఆర్ వైష్ణవి బ్యాంక్వట్ హాల్లో విశ్వా వసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం చేశారు. ఇందులో భాగంగా అత్యధిక సంఖ్యలో పాల్గొన్న సోదరీ సోదరీమణులకు ఉగాది పంచాంగ కమిటీ ద్వారా లక్కీ ట్రిప్ వేయడం జరిగింది అందులో పేరు వచ్చిన వారికి ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేశారు. కాగా ప్రథమ బహుమతిని బుక్క రమేష్ దంపతులు, ద్వితీయ బహుమతిని వాసవి గ్రూప్ ఛానల్ పార్ట్నర్ కుక్కడపు సుధాకర్ దంపతులు స్పాన్సర్డ్ చేశారు. అనంతరం బ్రహ్మశ్రీ డాక్టర్ నాయకంటి మల్లికార్జున శర్మ సిద్ధాంతి ని ఘనంగా సన్మానించారు. అనంతరం సిద్ధాంతి మాట్లాడుతూ ఈ విశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభాలు కలగాలని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ శ్రవణంలో వివిధ రాసుల వారికి కలిగే కష్టాలు దోషాలు వాటికి నివారణ గురించి తెలియజేశారని అన్నారు. అందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. తదనంతరం సంఘం సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా ఇదే విధంగా ఘనంగా పంచాంగ శ్రవణం నిర్వహిస్తామని అన్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఇక్కడికి విచ్చేసిన బ్రహ్మశ్రీ డాక్టర్ నాయకంటి మల్లికార్జున శర్మ సిద్ధాంతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పంచాంగ శ్రవణంలో సిద్ధాంతి చేతుల మీదుగా సంఘం యొక్క పంచాంగం ఆవిష్కరించామని అన్నారు. అందరికీ పంచాంగం పంపిణీ చేశామని, భోజనాలు ఏర్పాటు చేశామని అన్నారు. 350 మందికి పైగా కాలనీవాసులు శ్రవణ కార్యక్రమంలో పాల్గొన్నారని తెలిపారు. వాళ్ళందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా దాతలకు ధన్యవాదాలు తెలుపుతూ అందరి దగ్గరికి స్వయంగా వెళ్లి పంచాంగం పంపిణీ చేస్తామని తెలిపారు. చివరులో బుక్క రమేష్ వందన సమర్పణం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ వందనపు కృష్ణమూర్తి, కో చైర్మన్ బుక్క రమేష్, బులిశెట్టి శ్రీనివాస్, శ్రవణ్ కుమార్, చిలకల వెంకన్న, నాచం సుధాకర్, కోత్తూరు శ్రీనివాస్, కటకం కృష్ణయ్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన చండూర్ మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు



చండూర్ /నగరనిజం : ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన చండూర్ మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు రంజాన్ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలో ఉన్న ముస్లిం సోదరులకు హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతూ అలాయ్ బలేయ్ చేస్తూ కులమతములకు అతీతంగా చండూర్ పట్టణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో బాగుండాలని కోరుకుంటూ ప్రార్థన చేశారు. ఇట్టి ఈ క్రమంలో మాజీ సర్పంచ్ నల్లగంటి మల్లేష్, గందూరి జనార్ధన్, ముస్లిం మత పెద్దలు మొలిసాబ్ ముజహిద్ , ఖ్రమ్రూ, ఖలీల్, సాధక్, హైమద్, జావీద్,నిరంజన్ అలీ,ఎజస్, వహీద్, ముజ్జు, జమీల్, లతీఫ్,రాజీద్దీన్, గౌస్, రహీం బాబా, కరంట్ శేరిఫ్, జన్ను,సమీర్,ముజిబ్, బషీర్, వాసిం, సజ్జు, నాసర్, జాఫర్,అలిం, గౌస్, అఖిల్, ఇమ్రాన్,అజిమ్,అదిల్,సర్వర్,ఫెరోజ్, జావీద్, జబ్బార్, సత్తార్, బాబుల్, హాశం యువత తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ఆధ్యాత్మికతకు ప్రతిరూపం మొహమ్మద్ జాహద్ నివాసంలో రంజాన్ వేడుకలు





హైదరాబాద్, మార్చ్ 31 (నగర నిజం): రంజాన్ మాసం ప్రతి మనిషిలో ఆధ్యాత్మికతను పెంపొందిస్తుందని బి.అర్.ఎస్ పార్టీ ఆర్కేపురం డివిజన్ ఉపాధ్యక్షులు మొహమ్మద్ జాహెద్ అన్నారు. రంజాన్ పర్వదినం వేడుకలను ఆర్కేపురం డివిజన్, మార్గదర్శి కాలనీలోని తన నివాసంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధపార్టీల నాయకులు, బంధు మిత్రులు ఆయనతో పాటు వారి కుటుంబ సభ్యులను మర్యాద పూర్వకంగా కలిశారు. శాలువాలతో ఘనంగా సన్మానించి, ఒకరికొకరు ఆలింగనం చేసుకుని పరస్పరం ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జాహెద్ తన తల్లిదండ్రులు ఫాతిమ జహంగీర్, తన కుటుంబ సభ్యులతో కలసి జి.హెచ్.ఎం.సి సిబ్బందికి కొత్త బట్టలు అందజేసి, ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మహమ్మద్ జాహెద్, జహంగీర్ ఫాతిమా మాట్లాడుతూ... అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో తరాబీ ప్రార్థనలతో ఎంతో పుణ్యం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ ఆసీఫ్, అమాన్, ఫరాన్, ఫాజ్, ఇంతియాజ్, అజ్జిమ్, కిషన్ లాడ్ ఖాధియన్, నాయకులు బేర బాలకిషన్, ఆనంద్ కుమార్ గౌడ్, సత్యనారాయణగౌడ్, జగన్ తదితరులుపాల్గొన్నారు.






NN NEWS
నగర నిజం

NN
NEWS
నగరనిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE